RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8

సంచిక (Issue) : 289 వెల - రూ 5:00

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

గురువారం 02, మార్చి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## ఎదురెదురుగా వేగంగా వస్తున్న రైళ్లు ఢీ

- గ్రీస్‌లో జరిగిన ప్రమాదంలో 26 మంది సజీవ దహనం



తెంపీ,మార్చి1(ప్రజామంటలు): ఎదురెదురుగా వచ్చిన రెండు రైళ్లు ఢీకొని 26 మంది సజీవదహనమైన ఘోర ఘటన మంగళవారం రాత్రి గ్రీస్‌లో జరిగింది. ఈ ప్రమాదంలో మరో 85 మందికి పైగా గాయపడ్డారు. ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. తాము ఉలిక్కిపడ్డామని, భూకంపం వచ్చిందేమోనని భయపడ్డామని ప్రమాదం నుంచి బయటపడిన ఓ ప్రయాణికుడు ఆందోళన వ్యక్తం చేశాడు. ఏథెన్స్ నుంచి థెసాలోనికి వెళుతున్న ఓ ప్రయాణికుల రైలు.. తెంపీ సమీపంలో ఎదురుగా వస్తున్న మిగతా... 2లో





## ప్రాణం తీసిన చదువు ఒత్తిడి..?

### రాలిన మరో విద్యాకుసుమం

- ఇంటర్ ఫస్టియర్ విద్యార్థి ఆత్మహత్య
- క్లాస్ రూమ్‌లో ఆత్మహత్య చేసుకున్న సాత్విక్
- కళాశాల యాజమాన్యం తీరుపై విద్యార్థి సంఘాల ఆందోళన
- కాలేజీ యాజమాన్యంపై చర్యలకు తల్లిదండ్రుల డిమాండ్

హైదరాబాద్,మార్చి1(ప్రజామంటలు): రంగారెడ్డి జిల్లా నార్సింగిలోని శ్రీచైతన్య ప్రైవేటు కాలేజీలో ఫస్ట్ ఇయర్ స్టూడెంట్ ఆత్మహత్య కలకలం రేపుతోంది. మంగళవారం రాత్రి 10 గంటల 30 నిమిషాల సమయంలో ఎన్. సాత్విక్ అనే విద్యార్థి క్లాస్ రూమ్‌లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కాలేజీలో ఒత్తిడి వల్లే ఆత్మహత్య చేసుకున్నట్లు స్వాతిక్ స్నేహితులు, ఇతర విద్యార్థులు చెబుతున్నారు. సాత్విక్ ఆత్మహత్య చేసుకున్న సమయంలో కనీసం కాలేజీ సిబ్బంది పట్టించుకోలేదని, ఆస్పత్రికి కూడా తీసుకెళ్లలేదని చెబుతున్నారు. మిగతా... 2లో

## తిమ్మాపూర్ వేంకటేశ్వరుడికి 2కిలోల కిరీటం

### దాతల సహకారంతో తయారుచేయించిన కెసిఆర్ సతీమణి

### బ్రహ్మోత్సవ కళ్యాణోత్సవంలో పాల్గొన్న కెసిఆర్ దంపతులు

కామారెడ్డి,మార్చి1(ప్రజామంటలు): కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవంలో సీఎం



కేసీఆర్ దంపతులు పాల్గొన్నారు. అక్కడ ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు. ఆ తర్వాత సీఎం కేసీఆర్ దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం సతీమణి శోభ.. దాతల సహకారంతో స్వామివారి కోసం తయారు చేయించిన 2 కిలోల బంగారు కిరీటాన్ని సీఎం కేసీఆర్ చేతుల మీదుగా స్వామివారికి మిగతా... 2లో

## తిమ్మాపూర్ గుడికి 7కోట్లు..!

- బాన్సువాడ అభివృద్ధికి 50కోట్లు
- కృతజ్ఞతా సభలో సిఎం కెసిఆర్ ప్రకటన



కామారెడ్డి,మార్చి1(ప్రజామంటలు): బాన్సువాడ నియోజక వర్గం అభివృద్ధికి సిఎంగా తన ప్రత్యేక నిధుల నుంచి 50కోట్లు మంజూరు చేస్తున్నట్లు సిఎం కెసిఆర్ ప్రకటించారు. పోచారం నాయకత్వంలో బాన్సువాడ నియోజక వర్గం బాగా అభివృద్ధి చెందిందని అన్నారు. ఈ నియోజక వర్గం ఇంకా అభివృద్ధి చెందడం కోసం సీఎం స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద రూ.50 కోట్ల నిధులు కేటాయిస్తున్నానని ప్రకటించారు.

తిమ్మాపూర్‌లో శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న అనంతరం అదే గ్రామంలో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభకు సీఎం కేసీఆర్ హాజరయ్యారు. ఈ సభలో సీఎం కెసిఆర్ మాట్లాడుతూ.. గతంలో తాను తిమ్మాపూర్‌కు వచ్చినప్పుడు వేంకటేశ్వర స్వామి గుడి ఒక మాదిరిగా ఉండేదని, ఇప్పుడు గుడిచుట్టూ పొలాలు,చెరువుతో ఆహ్లాదకరంగా మారిందని అన్నారు. స్వామివారి కరుణ బాన్సువాడ మీద, యావత్ తెలంగాణ ప్రజానీకం మీద ఉండాలని మిగతా... 2లో

## గుండెపోటుతో ఏటా 15 లక్షల మంది మృత్యువాత

- సకాలంలో వైద్యం అందకపోవడంతోనే మరణాలు
- సీపీఆర్ పక్రియ ద్వారా ప్రాణాలు కాపాడవచ్చు
- రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్,మార్చి1(ప్రజామంటలు): కార్డియాక్ అరెస్టు ఎవరికైనా రావొచ్చు.. అది రావడానికి సమయం, సందర్భం లేదని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. మన దేశంలో ఏడాదికి 15 లక్షల మంది సడెన్ కార్డియాక్ అరెస్టుతో చనిపోతున్నారని అన్నారు. ప్రతి రోజు సగటున 4 వేల మంది చనిపోతున్నారు. ఈ చనిపోతున్న వారి సంఖ్యను సీపీఆర్ పక్రియ ద్వారా మిగతా... 2లో

## యూకె పర్యటనలో స్మార్ట్‌గా రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ,మార్చి1(ప్రజామంటలు): దేశవ్యాప్తంగా పాద యాత్ర వేళ గుబురు గడ్డంతో భీకరంగా కనిపించిన రాహుల్ గాంధీ తన ముఖ స్వూపాన్నిఇన మార్చేశాడు. కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో ఉపన్యాసానికి ముందు రాహుల్ గాంధీ తన లుక్ పూర్తిగా మార్చేశాడు. మొదటిసారిగా తన జుట్టు మరియు గడ్డాన్ని కత్తిరించారు. కాంగ్రెస్ నాయకుడు ఒక వారం పర్యటన కోసం మంగళవారం లండన్‌లో అడుగుపెట్టారు. ఇందులో తన విద్యాసంస్థ అయిన కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు ఉపన్యాసం ఇవ్వనున్నారు. కేంబ్రిడ్జ్ జడ్జి బిజినెస్ స్కూల్ మిగతా... 2లో



## మారోమారు గ్యాస్ భారం

- సిలిండర్‌పై రూ.50 పెంపు

న్యూఢిల్లీ,మార్చి1(ప్రజామంటలు): సామాన్యులకు కేంద్ర ప్రభుత్వం మరోమారు షాక్ ఇచ్చింది. గృహ వినియోగ గ్యాస్‌తో పాటు కమర్షియల్ గ్యాస్ ధరలను చమురు కంపెనీలు భారీగా పెంచాయి. గృహ వినియోగ వంట గ్యాస్‌పై రూ.50 పెంచాయి. వాణిజ్య సిలిండర్‌పై రూ.350.50 పెరిగింది. పెరిగిన ధరలు బుధవారం నుంచి అమలులోకి వస్తాయని తెలిపాయి. పెరిగిన ధరలతో డొమెస్టిక్ సిలిండర్ ధర దేశ రాజధానిలో రూ.1,103కు చేరింది. వాణిజ్య సిలిండర్ ధర రూ.2,119కి పెరిగింది. మిగతా... 2లో

## మెడికో ప్రీతి ఘటనపై... జ్యుడిషియల్ విచారణ

- సొంతంగా మత్తు ఇంజెక్షన్ తీసుకోవడం అసాధ్యం
- ప్రీతి మరణంపై మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్



హైదరాబాద్,మార్చి1(ప్రజామంటలు): మెడికో స్టూడెంట్ ప్రీతి ఘటనపై జ్యుడీషియల్ విచారణ జరిపించాలని మాజీ ఎంపీ, బిజెపి నేత బూర నర్సయ్య గౌడ్ డిమాండ్ చేశారు. ప్రీతిది హత్యనా, ఆత్మహత్యనా అన్న విషయాన్ని ప్రభుత్వం తేల్చుకోలేక పోతుందన్న ఆయన.. సొంతంగా ఇంజెక్షన్ తీసుకోవడం అసాధ్యమని చెప్పారు. ప్రీతి మెడికల్ వెంటిలేటర్ పై లేదని, పొలిటికల్ వెంటిలేటర్ మీద ఉందని బూర నర్సయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. హెచ్‌ఆర్సీ ప్రీతిని అపోలో కు షిఫ్ట్ చేయమన్నందుకే డెత్ డిక్లేర్ చేశారని ఆరోపించారు. వెనుకబడిన వారిపై ఆరోపణలు ఉంటే వెంటనే ఎన్ కౌంటర్ అవుతారన్నారు. కానీ ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు తమ వారైతే ప్రభుత్వం వారి తరఫున పోరాడుతుందని చెప్పారు. నేరాలు జరిగిన వెంటనే పోలీసులు చర్యలు మిగతా... 2లో



## మోడీ సైన్యంలో సైనికురాలిగా పనిచేస్తా...

### బిజెపి గూటికి జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణి


### ఢిల్లీలో బిజెపి కండువా కప్పిన కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్

న్యూఢిల్లీ మార్చ్ 01 (ప్రజా మంటలు): సంవత్సర కాలంగా వినవచ్చిన మాటలు ఈ రోజు కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ కండువా కప్పి భోగ శ్రావణిని పార్టీలో చేర్చుకోవడంతో నిజమయ్యాయి. భారాస నాయకులు మొదటి నుండి చేసిన ఆరోపణల వల్లనో, పార్టీ నాయకుల సూటిపోటీ మాటల వల్లనో కానీ మొత్తానికి రాజకీయాల్లోకి వచ్చిన మూడేళ్లలో పార్టీ మారిన భోగ శ్రావణికి అనుకున్నట్లుగానే రాబోయే ఎన్నికల్లో జగిత్యాల అసెంబ్లీ టిక్కట్టు వస్తే మాత్రం, ఆమె "రొట్టె విరిగి నేతిలో పడ్డట్టే". ముందుగా ప్రచారం జరిగినట్లు అమిత్



షాను కలుసుకోలేదు. కానీ ఆమె ఢిల్లీలో పార్టీలో చెరడంతో ఆమెకు పార్టీ ప్రత్యేక స్థానం కల్పిస్తున్నట్లుగా భావిస్తున్నారు. భోగ శ్రావణి మిగతా... 2లో

## ప్రజానాడి






## ఇంటింటికీ హాత్ సే హాత్ జోడో యాత్ర

- తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మాణిక్ రావ్ ఠాక్రే

సూర్యాపేట,మార్చి1(ప్రజామంటలు): ఇంటింటికీ హాత్ సే హాత్ జోడో యాత్ర వెళ్ళాలనేదే రాహుల్ ఉద్దేశమని తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మాణిక్ రావ్ ఠాక్రే స్పష్టం చేశారు. సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో హాథ్ సే హథ్ జోడో యాత్ర ప్రారంభోత్సవంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జి మాణిక్ రావ్ ఠాక్రే.. రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 3500 కిలోమీటర్లు జోడో యాత్ర చేశారని చెప్పారు. దేశంలోని అన్ని జాతులను ఏకం చేసి, బీజేపీ ప్రభుత్వం పేద ప్రజలకు చేస్తున్న అన్యాయాలను తెలియచేయడానికి ప్రయత్నించారని తెలిపారు. ప్రతి నియోజకవర్గపరిధిలోనూ బ్లాక్ స్థాయి, మండల స్థాయి, మిగతా... 2లో

## అత్యాచారాలకు పాల్పడే వారి ఇళ్లను బుల్డోజర్స్‌తో కూలుస్తాం

- యోగి ప్రభుత్వాన్ని ఆదర్శంగా తీసుకుని పాలిస్తాం
- మహిళామోర్చా కార్యక్రమంలో బండి సంజయ్

హైదరాబాద్,మార్చి1(ప్రజామంటలు): బీజేపీ ప్రభుత్వం వచ్చాక మహిళలపై అత్యాచారాలు చేసే వారి ఇళ్లను బుల్డోజర్స్‌తో కూల్చుతామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తెలిపారు. మహిళలకు రక్షణ కల్పించే విషయంలో ఉత్తరప్రదేశ్‌లోని యోగి ప్రభుత్వాన్ని



ఆదర్శంగా తీసుకుని పని చేస్తామన్నారు. లిక్కర్ స్కాం ప్రభుత్వాన్ని గద్దె దించడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని బండి సంజయ్ పేర్కొన్నారు. బీజేపీ కార్యాలయంలో జరిగిన మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం వచ్చాక మహిళలను కన్నెత్తి చూడాలంటే ఆకతాయిలు వణకాలన్నారు. ఎస్టీ మహిళను రాష్ట్రపతిని మిగతా... 2లో

## కేజ్రీవాల్ కేబినేట్‌లోకి భరద్వాజ్, అతిషిలకు ఛాన్స్

- లెఫ్టినెంట్ గవర్నర్‌కు సిఫార్సు

న్యూఢిల్లీ,మార్చి1(ప్రజామంటలు): కేజీవ్రాల్ మంత్రి వర్గంలో ఇద్దరు కొత్త మంత్రులు చేరబోతున్నారు. ఆప్ ఎమ్మెల్యేలు సౌరభ్ భరద్వాజ్, అతిషిలను క్యాబినెట్ లోకి తీసుకోవాలని కేజీవ్రాల్ నిర్ణయించినట్లుగా తెలుస్తున్నది. ఈ మేరకు వారి ఇద్దరి పేర్లను ఢిల్లీ లెప్టినెంట్ గవర్నర్‌కు పంపారని పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా డిప్యూటీ సీఎం, మరో మంత్రి మిగతా... 2లో



# ఎదురెదురుగా వేగంగా వస్తున్న రైళ్లు ఢీ

(మొదటి పేజీ తరువాయి)

కార్గో రైలును బలంగా ఢీకొట్టింది. దీంతో ప్రయాణికుల రైలుకు చెందిన తొలి మూడు బోగీల్లో భారీగా మంటలు చెలరేగాయి. మరిన్ని బోగీలు పట్టాలు తప్పి పక్కకు పడిపోయాయి. ఈ ప్రమాద తీవ్రతకు ధ్వంసమైన ముందు బోగీల్లో 26 మంది సజీవదహనమవ్వగా మరి కొంతమందిని సిబ్బంది కాపాడి ఆసుపత్రికి తరలించారు. క్షత గాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న భద్రతా సిబ్బంది, పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. ప్రమాద సమయంలో ప్యాసింజర్ రైలులో దాదాపు 350 మంది ప్రయాణికులున్నారు. వీరిలో 200 మందిని సహాయక సిబ్బంది సురక్షితంగా కాపాడారు. చీకటిగా ఉండటం, మంటలు పెద్దఎత్తున చెలరేగడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

# మారోమారు గ్యాస్ భారం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లో గృహ వినియోగ సిలిండర్ ధర రూ.1175కి చేరింది. డొమెస్టిక్ గ్యాస్ లిండర్ ధర దాదాపు ఎనిమిది నెలల తర్వాత రూ.50 పెరిగింది. గత ఏడాది జూలై నుంచి ధరలు స్థిరంగా కొనసాగుతూ వచ్చాయి. ఇప్పటికే పెరిగిన ధరలతో సామాన్యులు విలవిలలాడుతుండగా.. తాజాగా పెరిగిన ధరలతో మరింత భారపడనున్నది.

# ఇంటింటికీ హాత్ సే హాత్ జోడో యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

గ్రామ స్థాయి, వాడవాడలో ఇంటింటికీ యాత్ర చేరాలని ఆయన ఆకాంక్షించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేసే పథకాలను మనం ప్రజల్లోకి తీసుకెళ్లాలని నేతలకు ఠాక్రే సూచించారు. ప్రతి నియోజకవర్గంలోనూ ఈ యాత్ర నిర్వహించి సత్తా చాటాలన్నారు. సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చి రుణం తీర్చుకోవాలని చెప్పారు.

# కేజ్రీవాల్ కేబినేట్‌లోకి భరద్వాజ్, అతిషిలకు ఛాన్స్

(మొదటి పేజీ తరువాయి)

రాజీనామాలు ఆమోదించి 24 గంటలు కూడా గడవక ముందే కేజ్రీవాల్ ఇద్దరు కొత్త ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో చోటు కల్పించారు. ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా, మరో మంత్రి సత్యేంద్ర జైన్ తాజాగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో మనీష్ సిసోడియాను సీబీఐ అరెస్ట్ చేయగా.. మనీలాండరింగ్ కేసులో సత్యేంద్ర జైన్ గత 9 నెల లుగా జైలులోనే ఉన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులు కేజ్రీవాల్ కేబినెట్?లో ఎందుకున్నారంటూ బీజేపీ విమర్శల నేపథ్యంలో ఇద్దరు మంత్రులు రాజీ నామా చేశారు. తాజా పరిణామాల నేపథ్యంలోనే కొత్తగా ఇద్దరు ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు వరించ నున్నాయి.

# తిమ్మాపూర్ గుడికి 7కోట్లు..!

(మొదటి పేజీ తరువాయి)

తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని చెప్పారు. వేంకటేశ్వర స్వామి గుడి బాగు కోసం రూ.7 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఆలయం కోసం ఎన్ని చేసినా తక్కువేనని, గుడి అభివృద్ధి కోసం ఇప్పటికే రూ.23 కోట్లు కేటాయించినట్లు పోచారం శ్రీనివాస్ చెప్పారని, దానికి అదనంగా మరో రూ.7 కోట్ల కేటాయిస్తున్నానని, ఈ నిధులతో గుడిని మరింత అభివృద్ధి చేయాలని సీఎం కేసీఆర్ సూచించారు. సమైక్య రాష్ట్రంలో మనం సింగూరు నీళు కోల్పోయామని చెప్పారు. తెలంగాణ ఉద్యమం చేపట్టడానికిగల కారణాల్లో నిజాంసాగర్ నీళ్లు కూడా ఒకటని అన్నారు. సభాపతి పోచారం అందరికీ ఆత్మీయుడని, అన్ని తెలిసిన వ్యక్తని సీఎం ప్రశంసించారు. ఉద్యమంలో భాగంగా పోచారం తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారని గుర్తుచేశారు. తన నియోజకవర్గ అవసరాల కోసం పోచారం చిన్నపిల్లాడిలా కొట్లాడుతాడన్నారు. ఒక్క బాన్సువాడ ఏరియాలోనే రైతులు రూ.1500 కోట్ల పంట పండిస్తున్నారని స్థానికుల ద్వారా తెలిసిందని సీఎం చెప్పారు. స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనే అవకాశం అందరికీ రాదని, తనకు తన ధర్మ పత్నితో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించిన శ్రీనివాస్‌రెడ్డికి, ఆయన ధర్మపత్నికి, ఈ వేడుకకు విచ్చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని సీఎం చెప్పారు. అంతకుముందు స్పీకర్ పోచారం, మంత్రి వేముల ప్రశాంతరెడ్డిలు మాట్లాడుతూ ఇక్కడికి కెఇసార్ రావడం అదృష్టమన్నారు. ఆయనకు తామంతా రుణపడి ఉనామని, ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

# సాత్విక్ ఆత్మహత్య కేసులో పోలీసుల చర్య

**కాలేజీకిచెందిన ముగ్గురిపై కేసు నమోదు**

**ఆచార్య, కృష్ణారెడ్డి, వార్డెన్ నరేశ్‌లపై ఎఫ్ఐఆర్ నమోదు**

**హైదరాబాద్,మార్చి1(ప్రజామంటలు):** నార్సింగిలోని శ్రీ చైతన్య కాలేజీ స్టూడెంట్ ఆత్మహత్య కేసులో ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. మృతుడు సాత్విక్ సూసైడ్ ఘటనపై తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు శ్రీచైతన్య కాలేజీ యాజమాన్యం ఫ్యాకల్టీ ఆచార్య, కృష్ణారెడ్డి, వార్డెన్ నరేష్ పై కేసులు నమోదు చేశామని ఏసీపీ రమణ గౌడ్ చెప్పారు. గతంలో కొంతమంది సిబ్బంది స్టూడెంట్స్ ను క్లాస్ రూమ్‌లోనే కొట్టిన వీడియోల పైనా దర్యాప్తు చేస్తున్నామని వివరించారు. కాలేజీలో ఒత్తిడి వల్లే ఆత్మహత్య చేసుకున్నట్లు స్వాతిక్ ఫ్రెండ్స్, ఇతర స్టూడెంట్స్ చెప్పారు. సాత్విక్ ఆత్మహత్య చేసుకున్న సమయంలో కనీసం కాలేజీ సిబ్బంది ఎవరూ పట్టించుకోలేదని, ఆస్పత్రికి కూడా తీసుకెళ్లలేదని విద్యార్థులు చెబుతున్నారు. తోటి విద్యార్థులే ఓ వ్యక్తి బైక్‌పై దగ్గరలోని ఆస్పత్రికి తీసుకెళ్లారని వివరించారు. ఆస్పత్రికి తరలించే లోపే సాత్విక్ చనిపోయాడు. పోస్టుమార్టం కోసం సాత్విక్ డెడ్ బాడీని ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. తమ కుమారుడు సాత్విక్ మృతి విషయం తెలియగానే తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు కాలేజీ వద్దకు చేరుకున్నారు. కుమారుడి మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. నార్సింగి చౌరస్తాలో బైఠాయించి ఆందోళన చేపట్టారు. తమకు న్యాయం జరిగేవరకూ ఇక్కడ నుండి కదిలేది లేదని స్పష్టం చేశారు. ఈఎఫ్‌ఐ లో చేర్చిన నిందితులను తమ ముందుకు తీసుకురావాలని సాత్విక్ బంధువులు డిమాండ్ చేశారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు.. సాత్విక్ తల్లిదండ్రులకు నచ్చచెప్పి ఆందోళన విరమింపజేశారు. కాలేజ్ యాజమాన్యంతో సాత్విక్ తల్లిదండ్రులను మాట్లాడిస్తామని నార్సింగి సీఐ శివకుమార్ హామీ ఇచ్చారు. మరోవైపు.. కాలేజీ విద్యార్థులను సిబ్బంది బాగా టార్చర్ పెడుతున్నారని కొంతమంది స్టూడెంట్స్ ఆరోపిస్తున్నారు. కాలేజీ క్లాస్ రూమ్‌లోనే విద్యార్థులను అడ్మిన్ ప్రిన్సిపల్ ఆచార్య కొడుతున్న విజువల్స్ బయటికొచ్చాయి. కాలేజీలో కులం పేరుతో దూషించేవాడని, తనకున్న ఆస్తుల గురించి చెబుతూ విద్యార్థులను చిన్నచూపు చూసేవాడని ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. కాలేజీ హాస్టల్ ఇన్ చార్జ్ నరేష్ కూడా విద్యార్థులను బూతులు తిడుతూ ఉంటాడని విద్యార్థులు చెబుతున్నారు.

# ప్రాణం తీసిన చదువు ఒత్తిడి..?

(మొదటి పేజీ తరువాయి)

తోటి విద్యార్థులే దగ్గరలోని ఆస్పత్రికి తీసుకెళ్లారని తెలుస్తోంది. అయితే.. ఆస్పత్రికి తరలించే లోపే సాత్విక్ చనిపోయాడు. పోస్ట్‌మార్టం కోసం ఉస్మానియా మార్చురీకి మృతదేహాన్ని తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు..కాలేజీ విద్యా ర్థులను సిబ్బంది బాగా టార్చర్ పెడుతున్నారని కొంత మంది విద్యార్థులు ఆరోపిస్తున్నారు. కాలేజీ క్లాస్ రూమ్ లోనే విద్యార్థులను అడ్మిన్ ప్రిన్సిపల్ ఆచార్య కొడుతున్న విజువల్స్ బయటికొచ్చాయి. కాలేజీలో కులం పేరుతో దూషించేవాడని, తనకున్న ఆస్తుల గురించి చెబుతూ విద్యార్థులను చిన్నచూపు చూసేవాడని ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. కాలేజీ హాస్టల్ ఇన్‌చార్జ్ నరేష్ కూడా విద్యార్థులను బూతులు తిడుతూ ఉంటాడని చెబు తున్నారు. సాత్విక్ ఆత్మహత్య ఘటనపై విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. రోడ్డుపై బైఠాయించి విద్యార్థి సంఘాల నాయకులు నిరసన తెలుపుతున్నారు. దీంతో దాదాపు 2 కిలోమీటర్ల వరకు ట్రాఫిక్ జామ్ అయ్యింది. మంచి విద్యాబుద్ధులు నేర్చుకొని ప్రయోజకుడు అవుతాడని భావించిన తల్లిదండ్రులకు పుత్రశోకం తప్పలేదు. కళాశాల యాజమాన్య వేధింపులు ఒత్తిడి తట్టుకోలేక ఓ ముక్కు పచ్చలారని విద్యార్థి జీవితం బలయింది. హైదరాబాద్ లోని నార్సింగ్ ప్రాంతంలో ఓ ప్రైవేటు కాలేజీలో ఈ దారుణం చోటుచేసుకుంది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన నాగుల రాజు అనే వ్యక్తి కుమారుడు నాగుల సాత్విక్ (16) తన క్లాస్ గదిలోనే ఆత్మహత్య చేసు కున్నాడు. ముక్కు పచ్చలారని ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థి క్లాస్ గదిలో ఉరివేసుకోవడం పట్ల విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కళాశాల ముందు ఆందోళన నిర్వహిస్తు న్నారు. కళాశాల ప్రిన్సిపల్ వార్డెన్ ఎక్కువ వేధింపులకు గురి చేశారని బాధితులు పేర్కొంటున్నారు. అదేవిధంగా రాత్రి 10 గంటలకు స్టడీ అవర్స్ అయిపోయాక విద్యార్థులందరూ హాస్టల్ గదికి చేరుకున్నారు. సాత్విక్ మాత్రం హాస్టల్‌కు వెళ్లకుండా క్లాస్ గదిలోనే బట్టలు ఆరవేసే వైరుతో ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు. ఈ దారుణం గమనించిన కొంతమంది విద్యార్థులు గోల చేయగానే వార్డెన్ అక్కడికి వచ్చాడు. కొన ఊపిరితో ఉన్న సాత్విక్‌ను రక్షించే ప్రయత్నం చేయలేదు. పైగా విద్యార్థులపై అరిచి వారిని అక్కడ నుండి వెళ్లగొట్టి గదికి తాళం వేశాడు. కొన ఊపిరితో ఉండగానే గదికి తాళం వేయడంతో దాదాపు పావుగంట ఆలస్యం అయింది. సకాలంలో ఆసుపత్రికి తరలించి ఉంటే సాత్విక్ బ్రతికేవాడు. ఆ తర్వాత విద్యార్థులు రెచ్చిపోయి ఆందోళన చేపట్టడంతో వార్డెన్ గది తాళం తీశాడు. అప్పటికే ఇంకా సాత్విక్ కొనఊపిరితోనే ఉండడం గమనార్హం. రక్షించే ప్రయత్నం చేయకపోవడంతో సాత్విక్ మృత్యువాత పడ్డాడు. ఈ వ్యవహారం తెలుసుకొని మృతుడి బంధువులు వార్డెన్, ప్రిన్సిపల్‌పై బుధవారం దాడికి దిగారు. కళాశాల యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కళాశాల వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. రాత్రి 8 గంటలకే తండ్రి నాగుల రాజు తన కుమారుని చివరిసారిగా కలిసినట్టు చెప్పారు. పరీక్షలు అయిపోయాక ఇంటికి రావాలని కోరారు.

అంతకు ముందు విద్యార్థి సాత్విక్ ఇంట్లో తన నానమ్మకు తనపై ఒత్తిడి పెడుతున్నారని బాగా కొడుతున్నారని చెప్పి వాపోయినట్లు చెబుతున్నారు. సాత్విక్‌ను పెద్ద ఎత్తున ఒత్తిడికి గురిచేయడం తిట్టడం, కొట్టడం వల్లే మనస్థాపాన్ని గురై ఆత్మహత్య చేసుకున్నాడని తోటి విద్యార్థులు చెబుతున్నారు. గత వారం రోజులుగా సాత్విక్ తోటి విద్యార్థుల ముందు ఉరి ఎలా వేసుకోవాలనే అనుమానాలను అడిగి తెలుసుకుంటున్నట్లు చెబుతున్నారు. యాజమాన్య వేధింపులు భరించలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడని, కళాశాల యాజమాన్యం పై అదే విధంగా ప్రిన్సిపాల్, వార్డెన్ పై హత్య కేసు నమోదు చేయాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు..

## గుండెపోటుతో ఏటా

# 15 లక్షల మంది మృత్యువాత

(మొదటి పేజీ తరువాయి)

తగ్గించుకోవచ్చన్నారు. ప్రస్తుతం ప్రతి 10 మందిలో ఒకరు మాత్రమే బతుకుతున్నారు. కానీ సీపీఆర్ పక్రియను విజయవంతం చేయగలిగితే 10 మందిలో ఐదుగురిని బతికించుకోవచ్చని డబ్ల్యూహెచ్‌వోతో పాటు పలు ఆరోగ్య సంస్థలు చెబుతున్నాయని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. మేడ్చల్ జిల్లాలో సీపీఆర్ శిక్షణను ప్రారంభించిన సందర్భంగా మంత్రి హరీశ్‌రావు ప్రసంగించారు. ఒక వ్యక్తి కార్డియాక్ అరెస్టుకు గురైన ఆ కొద్ది నిమిషాల్లో సీపీఆర్ పక్రియను చేయగలిగితే ఎంతో మంది ప్రాణాలను బతికించుకోవచ్చన్నారు. తెలంగాణలో సడెన్ కార్డియాక్ అరెస్టు వల్ల ఏడాదికి 24 వేల మంది చనిపోతున్నట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. సీపీఆర్ శిక్షణ బాగా చేయగలిగితే ఇందులో సగం మందిని కాపాడుకోవచ్చు. సీపీఆర్ చేసేందుకు అవగాహన, శిక్షణ మాత్రమే అవసరం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. సీపీఆర్ శిక్షణను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. వైద్యారోగ్య శాఖ, మున్సిపల్, పంచాయతీ రాజ్, పోలీసు సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. గేటెడ్ కమ్యూనిటీస్‌లో ఉండే సెక్యూరిటీతో పాటు ఇతరులకు కూడా శిక్షణ ఇచ్చే ప్రయత్నం చేస్తాం. ప్రజల విలువైన ప్రాణాలను కాపాడటమే సీపీఆర్ లక్ష్యం. ప్రతి రోజు వ్యాయామం, యోగా చేయాలి. ఇప్పుడు ప్రతి ఒక్కరి లైఫ్ స్టైల్ మారిపోయింది. చెడు అలవాట్లకు అలవాటుపడ్డారు. ఆహారపు అలవాట్లు మారాయి. పని



ఒత్తిడి కారణంగా షాక్స్ వస్తున్నాయి. కరోనా తర్వాత కూడా కార్డియాక్ అరెస్టులు పెరిగాయి. ప్రజలు ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఆరోగ్య రక్షణ కోసం లైఫ్ స్టైల్‌ను మార్చుకోవాలి. సీపీఆర్ పక్రియపై అందరికీ అవగాహన కల్పిస్తాం. సీపీఆర్‌ను మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల వరకు తీసుకెళ్లేందుకు వైద్యారోగ్య శాఖ కృషి చేస్తోంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కెటిఆర్, మల్లారెడ్డిలు కూడా పాల్గొన్నారు.

## అత్యాచారాలకు పాల్పడే వారి ఇళ్లను

# బుల్డోజర్స్‌తో కూలుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

చేసి మహిళలకు గౌరవం తెచ్చిన ఘనత ప్రధాని మోదీదేనని బండి సంజయ్ అన్నారు. కేసీఆర్ హాయాంలో మహిళలను చితిమీద పడుకోబెట్టే పరిస్థితి వచ్చిందన్నారు. మహిళలకు తాళం చెవి ఇచ్చిన కుటుంబం బాగుంటుందన్నారు. తన కేబినెట్‌లోఎనిమిది మంది మహిళలకు మంత్రులుగా మోదీ అవకాశం కల్పించారన్నారు. ఎనిమది మంది గవర్నర్లు, నలుగురు మహిళా ముఖ్యమంత్రులను చేసిన ఘనత బీజేపీదేనన్నారు. కేసీఆర్ హాయాంలో తెలంగాణలో రోజుకో అత్యాచారం జరుగుతోందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కంటే బీజేపీ మహిళ విభాగం బలంగా ఉందని బండి సంజయ్ పేర్కొన్నారు. బీఆర్ఆర్‌లో మహిళలకు గౌరవం లేదన్నారు.

లిక్కర్ దందా, డ్రగ్స్ దందా, పత్తాలాట అన్నీ కవితక్క.. తైతక్క వేనన్నారు. బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయంగా తెలం గాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడబోతోందని బండి సంజయ్ పేర్కొన్నారు.

# యూకె పర్యటనలో స్మార్ట్‌గా రాహుల్ గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

విజిటింగ్ ఫెలో అయిన రాహుల్ గాంధీ 'లెర్నింగ్ టు లిజన్ ఇన్ 21వ శతాబ్దం' అనే అంశంపై ప్రసంగిస్తారు. హెయిర్ స్టైల్ మార్చిన గడ్డంతో ఉన్న కాంగ్రెస్ ఎంపీ ఫోటోలను సోషల్ మీడియాలో చాలా మంది షేర్ చేశారు. 52 ఏళ్ల రాహుల్ ఇటీవల తన 12-రాష్ట్రాల పాదయాత్రలో భాగంగా భారీగా జుట్టు,గడ్డాన్ని పెంచుకున్నాడు. నాలుగు నెలల్లో దాదాపు 4000 కి.మీ పాదయాత్ర చేశాడు.

కేంబ్రిడ్జ్‌లో రాహుల్ గాంధీ 'బిగ్ డేటా అండ్ డెమోక్రసీ' 'ఇండియా-చైనా సంబంధాలు' అనే అంశంపై యూనివర్శిటీ కార్పస్ క్రిస్టీ కాలేజ్ అండ్ కోలో భారతీయ సంతతికి చెందిన ఫెలో ట్యూటర్ డైరెక్టర్ ఆఫ్ స్టడీస్ ప్రొఫెసర్ శ్రుతి కపిలాతో కలిసి ఈ సెషన్లను నిర్వహించాలని యోచిస్తున్నారు.ఈ సందర్భంగా భారత జాతీయ కాంగ్రెస్కు చెందిన భారత ప్రధాన ప్రతిపక్ష నాయకుడు.. ఎంపీ రాహుల్ గాంధీకి స్వాగతం పలకడం ఆనందంగా ఉంది' అని కేంబ్రిడ్జ్ మంగళవారం ట్వీట్ చేసింది. కాంగ్రెస్ నాయకుడు ఈ ట్వీట్ను పంచుకుంటూ 'నా అల్మా మేటర్ కేంబ్రిడ్జ్ విశ్వవిద్యా లయాన్ని సందర్శించి ఉపన్యాసం ఇవ్వడానికి ఎదురు చూస్తున్నాను. భౌగోళిక రాజకీయాలు అంతర్జాతీయ సంబంధాలు పెద్ద డేటా మరియు ప్రజాస్వామ్యంతో సహా వివిధ డొమైన్లలో కొన్ని ప్రకాశవంతమైన వ్యక్తులతో ఉన్నందుకు సంతోషంగా ఉంది. అని రాహుల్ ట్వీట్ చేశాడు. కాంగ్రెస్ నాయకుడు చివరిసారిగా మేలో యూకే పర్యటన సందర్భంగా కార్పస్ క్రిస్టి కాలేజీలో 'ఇండియా ఎట్ 75' అనే కార్యక్రమంలో కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. రాయ్‌పూర్‌లో మూడు రోజుల కాంగ్రెస్ నాయకత్వ సమావేశం ముగిసిన వెంటనే రాహుల్ గాంధీ యూకే వెళ్లారు.

# తిమ్మాపూర్ వేంకటేశ్వరుడికి 2కిలోల కిరీటం

(మొదటి పేజీ తరువాయి)

సమర్పించారు. అనంతరం సీఎం దంపతులను వేదపండితులు ఆశీర్వదించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో సీఎం దంపతుల వెంట స్పీకర్



పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎంపీలు సంతోష్ కుమార్, బీబీ పాటిల్, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు. కాగా, అంతకుముందు బాన్సువాడకు చేరుకున్న ముఖ్యమంత్రి దంపతులకు స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఘనస్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలోని వేంకటేశ్వరస్వామి ఆలయానికి చేరుకున్న సీఎం దంపతులు కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. కాగా,



తిమ్మాపూర్‌లో శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. కన్నుల పండువలా జరుగుతున్న ఈ బ్రహ్మోత్సవాలను వీక్షించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభతో కళకళలాడాయి. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సీఎం కేసీఆర్, ఆయన సతీమణి శోభ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత వారికి ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. దాతల సహకారంతో స్వామి వారి కోసం తయారు చేసిన 2 కేజీల బంగారు కిరీటాన్ని సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఆలయానికి అందజేశారు.

# మోడీ సైన్యంలో సైనికురాలిగా పనిచేస్తా...

(మొదటి పేజీ తరువాయి)

పార్టీలో చేరాలని కోరుతూ గతంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, హుజురాబాద్ ఎమ్మెల్యే బీజేపీ నేత ఈటెల రాజేందర్ భోగ శ్రావణి ఇంటికి వచ్చి పార్టీలోకి ఆహ్వానించారు. వారి ఆహ్వానం మేరకు భోగ శ్రావణి నేడు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ సమక్షంలో బిజెపి సభ్యత్వాన్ని, వారి సమక్షంలో స్వీకరించారు. భోగ శ్రావణితోపాటు భోగ ప్రవీణ్, ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి, జిల్లా అధ్యక్షులు మోర పెల్లి సత్యనారాయణ రావు తదితరులు ఉన్నారు.

**మోడీ సైన్యంలో సైనికురాలిగా పనిచేస్తా....**

భారాశాను వీడిన భోగ శ్రావణి బిజెపిలో చేరిన వెంటనే ఒక ప్రకటన చేస్తూ, మోడీ సైన్యంలో ఒక సైనికురాలిగా పనిచేస్తానని అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే వల్లనే తాను అణచివేతకు గురై, కన్నీరు పెట్టుకొని తాను మున్సిపల్ చైర్ పర్సన్ పదవికి, బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశానన్నారు. తాను కన్నీటితో రాజీనామా చేసినప్పటికీ బిఆర్ఎస్ పార్టీ నుండి తనకు ఎలాంటి ఓదార్పు లభించలేదని, అయితే ఒక ఆడబిడ్డగా తనను అక్కున చేర్చుకున్న బిజెపి నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు భరోసా కల్పించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్, ఎంపీ ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. మోడీ నాయకత్వంలో భారతమాత సేవ చేసేందుకు ఒక సైనికురాలిగా పనిచేస్తానని తెలిపారు. జిల్లాలో బిజెపి బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ప్రకటించారు.

## మెడికో ప్రీతి ఘటనపై...

# జ్యుడిషియల్ విచారణ

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోరని, ట్విట్టర్‌లో మెస్సేజ్ వస్తేనో, ప్రగతి భవన్ నుంచి ఫోన్ వస్తేనో స్పందిస్తారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. యువకులు మద్యానికి బానిసలై హత్యలు చేస్తున్నారని బూర నర్సయ్య ఆరోపించారు. గతంలో తెలంగాణలో నడిరోడ్డుపై చంపడం చూశామని, పోలీసు వ్యవస్థ ను బీఆర్ఎస్ కు మరో విభాగంగా తయారు చేశారని మండిపడ్డారు. మద్యం, మత్తు, మతమే రాష్ట్రంలో నేడు కనిపిస్తున్నాయని ఆయన చెప్పారు. కమాండ్ కంట్రోల్ రూంను ఏర్పాటు చేసి ఏం చేస్తున్నారు అని బూర నర్సయ్య ప్రశ్నించారు. బీజేపీ వి కార్నర్ మీటింగ్ లు అయితే బీఆర్ఎస్ వి క్యాష్ మీటింగ్ లు అంటూ విమర్శలు సంధించారు. రాష్ట్రంలో 11వేల మీటింగ్ లు నిర్వహించామని, ఇది ఏ పార్టీకి సాధ్యం కాదని చెప్పారు. ప్రతి సమావేశంలో 200మంది పాల్గొన్నారన్నారు. రాష్ట్రంలో 60లక్షల మందిని మేం టచ్ చేశామన్న ఆయన... తెలంగాణ ప్రజలు ఓట్లేస్తేనే హీరో లు అవుతారు... లేదంటే జీరోలు అవుతారంటూ వ్యాఖ్యానించారు. పెద్దనాయకులు కాదు.. పేద నాయకులను గెలిపించండని కోరారు.బీఆర్ఎస్ అవినీతి కుటుంబ పాలనను అంతం చేయాలని ప్రజలు ఎదురు చూస్తున్నారని బూర నర్సయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలక్, విస్తరాకు అంటూ బీజేపీని అవమానించేలా మాట్లాడితే ... భవిష్యత్తులో మీరు వాటిపైనే తినాల్సి ఉంటుందని కీలక వ్యాఖ్యలు చేశారు. మోడీ మీద అభాండాలు వేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పిల్లలు పదో తరగతికి కూడా రాకముందే మద్యం తాగుతున్నారని, దాని వల్ల హాస్టల్స్ లో ఆకృత్యాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఎక్సైజ్ ప్రోహిబిషన్ శాఖ కాకుండా ఎక్సైజ్ అండ్ ప్రమోషన్ శాఖగా పేరు మార్చుకోవాలని సెటైరికల్ కామెంట్స్ చేశారు. కల్వకుంట్ల కుటుంబం అన్ని వర్గాల వారిని వాడుకుని వదిలేస్తోందని బూర నర్సయ్య ఆరోపించారు.

# ర్యాగింగ్ నిరోధానికి చర్యలు

**కెఎంసిలో ర్యాగింగ్ కమిటీ భేటీ**

**వరంగల్,మార్చి1(ప్రజామంటలు):** వరంగల్‌లో ఇటీవల చోటుచేసుకున్న డాక్టర్ ప్రీతి ఆత్మహత్యపై కేఎంసీలో యాంటీ ర్యాగింగ్ కమిటీ సమావేశం ప్రారంభమైంది. పన్నెండు మందితో సమావేశమైన ఈ కమిటీకి కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్, ఆర్డీవో, ఏసీపీ, హెచ్ఓడీలు, ఒక స్టూడెంట్ ప్రతినిధి, స్టూడెంట్స్ పేరెంట్ ఒకరు హాజరయ్యారు. ఇప్పటికే కాకతీయ మెడికల్ కాలేజీకి, ఎన్ఎంసీ, జాతీయ ఉమెన్స్ రైట్స్, ప్రొటెక్షన్ కమిటీ నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో కేఎంసీ అధికారులను కమిటీలు నివేదిక కోరాయి. ర్యాగింగ్ నిర్మూలనపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.. ఎలాంటి జాగ్రత్తలు పాటించాలనే విషయాలపై విశ్లేషించి యాంటీ ర్యాగింగ్ కమిటీ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది. నిందితుడు సైఫ్ పై నమోదైన కేసులు... తీసుకోవాల్సిన చర్యలు... మళ్ళీ ర్యాగింగ్ ఘటనలు జరగకుండా చర్యలపైనా చర్చ సాగనున్నట్టు తెలుస్తోంది.

## దేశంలోనే అతి పెద్ద

# ప్రోటో టైపింగ్ సెంటర్ టీ వర్క్స్

**నేడు ప్రారంభించనున్న మంత్రి కెటిఆర్**

**హైదరాబాద్,మార్చి1(ప్రజామంటలు):** టాలెంట్ ఎవరి సొత్తు కాదని మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ నాలుగు సంవత్సరాలుగా రన్ చేస్తున్నామన్న కేటీఆర్.. వినూత్న ఆలోచనలతో ఔత్సాహిక యువకులు ఎవరు ముందుకు వచ్చినా తాము సపోర్ట్ చేస్తానని హామీ ఇచ్చారు.



ఇమేజ్ టవర్స్ ను 2023 లో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం దేశంలోనే అతి పెద్ద ప్రోటో టైపింగ్ సెంటర్ టీ వర్క్స్ ను ప్రారంభిస్తామని చెప్పారు. చైనాకు చెందిన ఫాక్స్ కాన్ ఛైర్మన్ యంగ్ లీవ్ టీ వర్క్స్ ను ప్రారంభిస్తారన్నారు. ఇక్కడ వందల వేల స్టార్టప్‌లు పనిచేస్తాయన్న మంత్రి కేటీఆర్... రూ.15 వేల కోట్ల మిషనరీతో టీ వర్క్స్ ప్రారంభం అవుతుందన్నారు. రూ.100 కోట్లకు పైగా విలువ చేసే మిషనరీకి పెట్టుబడులు తెచ్చేదుకు ఎలాన్ చేస్తున్నామని కేటీఆర్ చెప్పారు. గ్రామీణ ప్రాంత ఓత్సాహిక యువతకు టీ వర్క్స్ ఉపయోగపడుతుందన్న కేటీఆర్.. డిజైనింగ్ ఇన్నోవేషన్ , మెటీరియల్ సైన్స్ పై విద్యార్థుల్లో అవగాన పెంచాలని సూచించారు. టీ వర్క్స్ ను స్కూల్ విద్యార్థులకు కూడా తీసుకు వస్తామని, వారికి కూడా అవగాహన కల్పిస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో ఏర్పాటు చేసిన ఐటీ హబ్‌లలో ఇక్కడ జరిగే ఇన్నోవేషన్స్ తెలిసేలా శాటిలైట్ సెంటర్స్ పెడతామని చెప్పారు. గ్రామీణ ప్రాంత ఇన్నోవేటర్స్ కు జిల్లాలో ఉన్న ఐటీ టీమ్ గైడ్ చేస్తుందని మంత్రి స్పష్టం చేశారు.

## పరామర్శించిన ఎల్ఎం కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్మన్ కొప్పుల స్నేహలత

**గొల్లపల్లి మార్చ్ 01 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలంలో ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎల్ఎం కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్మన్ కొప్పుల స్నేహలత. గొల్లపల్లి మండలంలోని శ్రీరాములపల్లె గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుకమారి శ్రీనివాస్ తండ్రి నారాయణ



మరణించగా వారిని వారి కుటుంబ సభ్యులను, శంకర్రావు పేట గ్రామానికి చెందిన కళ్లెం సత్యనారాయణ రెడ్డి మరణించగా వారి కుటుంబ సభ్యులను, రాఘవపట్నం మరియు గంగదేవిపల్లి గ్రామాలలో %దీ=వా% పార్టీ సీనియర్ నాయకులు కొలకాని(సింగపూర్) రాజయ్య భార్య కొలకాని లచ్చవ్వ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను అలాగే గుగ్గిళ్ల సత్తన్న కూతురు అనూష మరణించగా వారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన గౌరవ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి కొప్పుల స్నేహాలత. వారి వెంట జడ్పీటీసీ గోస్కుల జలందర్ ,ఏఎం సి చైర్మన్ కాంపెల్లి హన్మాండ్లు, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ బోయపోతు గంగాధర్, సర్పంచ్ లు నెరేళ్ల గంగారెడ్డి, రాగం శంకరయ్య, బాలసాని సుజాత రాజ్ కుమార్, ఎంపీటీసీ గోలి లక్ష్మి గంగారెడ్డి , బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం గంగారెడ్డి, బుర్ర తిరుపతి గౌడ్, చంద్రయ్య, గంగపూర్ సర్పంచ్ జగన్, బీఆర్ఎస్ యూత్ మండల ఉపాధ్యక్షుడు సల్లూరి శోభన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వంగర గ్రామ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ చైర్మన్‌గా గజ్జల సురేష్

**భీమదేవరపల్లి మార్చ్ 01 (ప్రజామంటలు):** వంగర గ్రామ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కమిటీ చైర్మన్ గా గజ్జల సురేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా మంచాల సదానందము, ప్రధాన కార్యదర్శిగా కందే సుధాకర్, కమిటీ



మెంబర్లుగా ఇల్లందుల సదయ్య, కందే చక్రపాణి, కందే సంజీవ్, గౌరవ అధ్యక్షులుగా గ్రామ ఇన్చార్జి సర్పంచ్ నల్లగొని రాజు, కందే రమేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ గజ్జల సురేష్ మాట్లాడుతూ, గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని, యువత అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ పి మండల అధ్యక్షులు తాడూరు చిరంజీవి, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి పవన్ కుమార్, ప్రధాన కార్యదర్శి గడిపే బిక్షపతి, నాయకులు వంగ మల్లయ్య, తూముల స్వామి, అందే సాల్మన్, పిసర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 9, 10 తేదీలలో తిరుపతిలో సాహితి బ్రహ్మోత్సవాలు

**కోరుట్ల మార్చ్ 01 (ప్రజామంటలు):** అంతర్జాతీయ సాహిత్య, సంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళా వేదిక మరియు చేంజర్ల ఇంద్రాణి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త సారద్యంలో శ్రీశ్రీ కళా వేదిక అధ్యక్షులు కత్తి మండ ప్రతాప్ ఆధ్వర్యంలో తిరుపతిలో



48 గంటల పాటు ప్రపంచ తెలుగు సాహితీ బ్రాహ్మత్సవాలు నిర్వహించనున్నారు. ఇందులో ప్రపంచ కవితోస్వవం సాహిత్య సదస్సులు కళా ప్రదర్శనలు, పుస్తకావిష్కరణలు ప్రపంచ సాహితీ కళా చరిత్రలో వరల్డ్ రికార్డ్ కార్యక్రమం ఏప్రిల్ 9,10 తేదీలలో మహాతీ ఆడిటోరియం తిరుపతి లో జరగనునన్నాయి. దీని పోస్టర్ ను కరింనగర్ జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్, అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కల్వకుంట రామకృష్ణ, ప్రముఖ రచయిత్రి, శ్రీశ్రీ కళావేదిక జాతీయ కార్యదర్శి చిందం సునీత, కరీంనగర్ ప్రముఖ సాహితీ వేత్తలు, దూస శ్రీనివాస్, అంకారపు అశోక్, కవులు రచయితలు పాల్గొన్నారు.

## పోసానిపేట సర్పంచ్ అవినీతిపై విచారణ

**కథలాపూర్ మార్చ్ 01 (ప్రజామంటలు):** మండలం పోసానిపేట గ్రామ పంచాయితీలో పలు పనులకు సంబంధించి గ్రామ సర్పంచ్ అవినీతికి పాల్పడ్డరంటూ అదే గ్రామానికి చెందిన బత్తుల రాజలింగం ఇటీవల జిల్లా కలెక్టర్ కు పిర్యాదు



చేశారు. కాగా ఈ సంఘటనపై బుధవారం డిఎల్ పివో శంకర్, ఎంపివో గంగాధర్ తో పాటు సంబందిత శాఖ అధికారులు బుధవారం పోసానిపేట గ్రామానికి వచ్చి విచారణ చేపట్టారు. గ్రామంలో సదరు సర్పంచ్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అక్రమ ఇసుక దందా చేయడంతో పాటు గ్రామ పంచాయితీకి సంబంధించిన పలు బిల్లుల డబ్బులను సొంతానికి వాడుకోవడం, గ్రామ పంచాయితీ నిధులు దుర్వినియోగం చేస్తున్నారన్న పిర్యాదు మేరకు గ్రామంలో అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టారు. విచారణ అనంతరం నివేదికను ఉన్నతధికారులకు అందజేస్తామని అధికారులు వెల్లడించారు.

## అమరవీరుల నెత్తుటి చుక్కల సాక్షిగా వర్గీకరణను సాధిస్తాం

**జనగామ మార్చి 01 (ప్రజామంటలు):** సామాజిక, సమానత్వపు పోరులో మాదిగల అస్థిత్వపు, ఆత్మగౌరవ హక్కుల జెండాను చేతబట్టి, జాతి భావితరాల భవిష్యత్తు కోసం తమ విలువైన ప్రాణాలను తృణప్రాయంగా వదిలిపెట్టిన మాదిగ అమరవీరుల త్యాగం వెలకట్టలేనిదని, ఉమ్మడి రిజర్వేషన్ల ఏకపక్ష దోపిడీని నిరసిస్తూ ఉద్యమించిన మాదిగ అమరుల పోరాట స్పూర్తి తోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సాధిస్తామని ఎం.ఎస్.ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ అన్నారు. లింగాలఘనపూర్ మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎం.ఎస్.పి, ఎం.ఆర్.పి.ఎస్, ఎం.ఎస్.ఎఫ్,వి.హెచ్.పి.ఎస్ అధ్వర్యంలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన నివాళి కార్యక్రమానికి మండల కన్వీనర్ గడ్డం సోమరాజు అధ్యక్షత వహించగా, ఆయన సామాజిక కార్యకర్త జెరిపోతుల ఉపేందర్ మాదిగ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన రాగల్ల ఉపేందర్ మాట్లాడుతూ.... అమరుల ఆకాంక్ష ఎస్.సి రిజర్వేషన్ల వర్గీకరణ సాధనేనని, పాలకులకు, రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి లేకపోవడం వల్లనే వర్గీకరణ బిల్లు ఆలస్యం అవుతుందని మండిపడ్డారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒక పైసా కూడా భారం పడని న్యాయమైన సమస్యను పరిష్కరించడంలో తాత్సారం ఎందుకని..? విద్యా ఉద్యోగ సంక్షేమ రంగాల్లో మాదిగ మాదిగ ఉప కులాలు దశాబ్దాల తరబడి మోసానికి గురవుతున్న, నష్టపోతున్న అందరూ అనుకూలం అంటూనే పరిష్కారం చూపకపోవడం ద్రోహం చేయడమేనని అన్నారు. మాదిగ అమరవీరుల త్యాగాల సాక్షిగా వారి శవాలపై ప్రమాణం చేసి వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తామని ప్రగల్బాలు పలికిన రాజకీయ పార్టీలు మాదిగల్ ని నమ్మించి నమ్మకద్రోహానికి ఒడిగట్టినయని ఆవేదన వ్యక్తం చేశారు. అమరుల త్యాగాన్ని మరువం పాలకుల మోసాన్ని విడువబోమని, వర్గీకరణపై స్పష్టత ఇవ్వకుండా అనుకూలం అంటూనే వారు ప్రాతినిధ్యం వహిస్తున్న చట్టసభల్లో మాట్లాడని రాజకీయ పక్షాల భరతం పట్టేలా ఉద్యమిస్తామని అన్నారు. బిజెపికి ఇచ్చిన మాట మీద కట్టుబడే నైజం ఉంటే వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలనీ డిమాండ్ చేశారు. లక్ష్యసాధన మార్గంలో భాగమై మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అమరులు చూపిన ఉద్యమ స్ఫూర్తి, ఆచరణ,నిబద్ధత, అంకితభావం, త్యాగనిరతిలు



మహోన్నతమైనవని వారినీ స్ఫూర్తిగా తీసుకుని వారి ఆశయాల సాధన కోసం పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు గట్టగళ్ళ బాబు మాదిగ, గ్రామ గౌరవ అధ్యక్షులు కుంటి వెంకటయ్య , నేతలు రాగల్ల చంద్రశేఖర్ మాదిగ, ప్యాట మహేందర్ మాదిగ, నర్సింగ కుమార్, గట్టగళ్ళ రాజయ్య మాదిగ, ప్రభాకర్ మాదిగ, గట్టగల్ల మహేందర్ మాదిగ, ముత్యాల అజయ్ మాదిగ, గట్టగల్ల క్రాంతి మాదిగ, బిక్షపతి మాదిగ, కడవెరుగు ప్రవీణ్ మాదిగ, భాస్కర్ మాదిగ, సోమయ్య, పవన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరుల స్ఫూర్తితో ఎస్సీ వర్గీకరణ సాధిస్తాం

**జనగామ మార్చి 01 (ప్రజామంటలు):** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం పాలకుల మోసాన్ని ఎండగడుతూ మాదిగ, మాదిగ ఉపకులాలకు భవిష్యత్తును అందించడం కోసం సామాజిక న్యాయ సాధనకు తమ ప్రాణాలను తునప్రాయంగా వదిలిపెట్టి జాతి కోసం అసువులు బాసిన మాదిగ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేవని వారి స్ఫూర్తితోనే ఎస్సీ వర్గీకరణను సాధిస్తామని, మాదిగ జాతి అభ్యున్నతి కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అహర్నిశలు ఉద్యమిస్తామని ఎం.ఎస్.పి రాష్ట్ర నాయకులు కొయ్యడ మల్లేశ్ మాదిగ, ఎం.ఎస్.పి జిల్లా ఇంచార్జి ఇనుముల నర్సయ్య మాదిగ, ఎం.ఇ.ఎఫ్ జాతీయ నాయకులు చెప్పాల ప్రసాద్ మాదిగలు అన్నారు. మార్చి 01 మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జనగామ జిల్లా కేంద్రంలోనీ స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎంఎస్పి జనగామ మండల ఇన్చార్జ్ నిర్మాల భాస్కర్ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. అమరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం వారు పాల్గొని మాట్లాడుతూ.... 28 ఏళ్లుగా మాదిగ జాతి చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత విషయంలో మాదిగల్ని నమ్మించి నమ్మబలికి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత వర్గీకరణ చేసే సంపూర్ణ మెజార్టీ ఉండి కూడా న్యాయం చేయకుండా ద్రోహం చేస్తున్నాయని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ ద్వారానే మాదిగ మాదిగ ఉపకులాలకు భవిష్యత్తు అని, పాలకులు నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. మాదిగ అమరవీరుల త్యాగం నడిపిన పోరాటం చిందించిన రక్తం మాదిగ జాతి ఎన్నటికీ మర్చిపోదని, వారు చూపిన మార్గంలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పాలకుల మోసాన్ని ద్రోహాన్ని ఎండగడుతూ సరికొత్త నూతనమైన అందాలో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని మాదిగ



అమరవీరుల ఆశయాలను సాధించి జాతి అభ్యున్నతి కోసం శ్రమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్. ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, వి.హెచ్.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు తాల్లపల్లి కుమార్, ఎం.ఎస్.పి, ఎం.ఆర్.పి.ఎస్. సీనియర్ నాయకులు కన్నారపు పరశు రాములు మాదిగ, టౌన్ ఇంఛార్జి గువ్వల రవి మాదిగ, కొడిదేటి కుమార్ మాదిగ, తాండ్ర ఆనందం మాదిగ, చింత సురేందర్ మాదిగ, కొంగరి రాములు, మేడ రాంచంద్రం, ఎల్లయ్య మాదిగ, ఎం.ఆర్.పి.ఎస్ పెంబర్తి ఉపాధ్యక్షులు సంకటి సంపత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## దళిత జాతిని కించపరిచిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేయాలి

**మల్లాపూర్ మార్చి 01 (ప్రజామంటలు):** కొత్తదాంరాజ్ పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి యావత్ దళిత సమాజంను కించపరుస్తు మాట్లాడాడు. అతనికి రాజకీయ పరంగా, రాజకీయల పార్టీల నాయకులను విమర్శించే హక్కు వుండవచ్చును కానీ మీ దళితులకు రాజకీయం చేయడానికి దమ్ము ఎక్కడిది అంటు, దళిత వాడలో పుట్టిన వారు అంటు హేళనగా మీ బ్రతుకు ఇంతే, మీకు రాజకీయం చేయాలంటే ఎవరు డబ్బులు ఇచ్చారని అవమాన పరిచాడు. కావున కొత్తదాంరాజ్ పల్లి గ్రామానికి చెందిన మామిడి, రాజశేఖర్ రెడ్డి పై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోగలరని అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబెడ్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర రమేష్, మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి లక్ష్మణ్ వర్కింగ్ ప్రెసిడెంట్ అరిగడ్డి పెద్దలు, కోశాధికారి నిగ రవి , ఆర్గనైజింగ్ సెక్రటరీలు వినయ్ సాహు , కోరుట్ల నరేష్ మరియు మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్ బాపూరపు రాకేష్ మరియు అంబేద్కర్ సంఘాల నాయకులు మేకల సతీష్ దళిత రాజు, మోతే రమేష్, నూతిపెల్లి రాజం,



గడచంద జగదీష్, అనుపట్ల దినేష్, ప్రదీప్, నాగ శేషు, పతకాల అరుణ్, చిన్న పెద్దిరాజం, ఉయ్యాల లక్ష్మణ్, మనోహర్, దామెర శేఖర్, జెల్ల రాజన్న లు పాల్గొన్నారు.

## గంగిశెట్టి వారి లైన్ ప్రాంతీయ సదస్సు

**జనగామ మార్చి 01 (ప్రజామంటలు):** గంగిశెట్టి వారి లైన్ ప్రాంతీయ సదస్సు జనగామలో బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ మోటివేటర్, లైన్ గంప నాగేశ్వరరావు ఉపన్యాసం ద్వారా అందరినీ ఆకట్టుకున్నారు. లయన్ డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ సేవా సంస్థలలో అంచలంచెలుగా ఎదిగి లయన్స్ క్లబ్ లో ప్రముఖ పదవి అయిన రీజన్ చైర్మన్ స్థాయికి ఎదిగి ఎన్నో సేవా కార్యక్రమాలు మరెన్నో అవార్డులు సొంతం చేసుకున్నారు. ప్రస్తుత రీజియన్ ఛైర్మన్ కు ఆధీనంలో ఇద్దరు జోన్ చైర్మన్లు, తొమ్మిది క్లబ్బులు కలవు వీటన్నింటినీ సమన్వయం చేసుకొని రకరకాల కార్యక్రమాలు రూపొందించి వాటిని అమలు చేయుటలో అత్యున్నత స్థానానికి ఎదిగి అందరి మనలను పొందగలిగారు. ఈ సందర్భంగా లైన్ గంప నాగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యంగా యువత అవధులు దాటుతూ ప్రవర్తించి ఆత్మహత్యలకు పాల్పడుతూ పలు సంఘటనలు మన సమాజంలో గమనిస్తున్నాము దాదాపు 250 మంది యువతకు తన కౌన్సిలింగ్ ద్వారా ఆత్మహత్యలను నివారించగలిగామని, ప్రతి సమస్యకు ఒక పరిష్కారం తప్పకుండా ఉంటుందని, దానికనుగుణంగా ప్రవర్తించి సమస్యను అర్థం చేసుకోగలమని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీజీలు కోఆర్సీలు, డిస్ట్రిక్ట్ గవర్నర్ లైజన్ ఆఫీసర్ కృష్ణ జీవన్ బజాజ్, క్యాబినెట్ కార్యదర్శి నాగబండి రవీందర్ ,కోశాధికారి అల్లాడి ప్రభాకర్ అడ్మినిస్ట్రేటర్ చంద్రగిరి ప్రసాద్ యాదగిరి చైర్మన్ టి. వెంకట్ నారాయణ వై సంజీవరెడ్డి, జోన్ చైర్మన్లు ముత్యాల అరుణ బొల్లికొండ



హనుమంతు, పజ్జూరి గోపయ్య, కోశాధికారి మార్యాల అశోక్ , వై మోహన్ రెడ్డి హెూం క్లబ్ అధ్యక్షుడు ఉప్పలయ్య , చిదురాల బాబు, సముద్రాల సందీప్ పాల్గొన్నారు.

## ఆర్‌కేడిసి మరియు ఎన్ఎస్‌వి విద్యాసంస్థల ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా


**జగిత్యాల మార్చి 01 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలో ఆర్కెడిసి మరియు ఎన్ ఎస్వీ విద్యాసంస్థలు ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత కోసం 40 కార్పొరేట్ కంపెనీలు 2 వేల పైన జాబ్ లతో మెగా జాబ్



మేళా ను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రామకృష్ణ, ప్రిన్సిపల్ రాజేందర్, అధ్యాపకులు మల్లేశం, బ్రహ్మండ భేరి నరేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన తక్కలపెల్లి నాయకులు

**జగిత్యాల మార్చి 01 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండలం తక్కలపెల్లి గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు ఏదుల్ల రాధా సతీష్,బీజేపీ నాయకులు మాజీ వార్డ్ మెంబర్ నరేష్,గంగాధర్ లు



మరియు వారి అనుచరులు 50 మంది బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,లైబ్రరీ చైర్మన్ డా చంద్ర శేఖర్ గౌడ్. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్రప్రసాద్, ఏఎంసీ చైర్మన్ నక్కల రాధా రవీందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సందీప్ రావు, సర్పంచ్ జయపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ దశరత్ రెడ్డి, సీనియర్ నాయకులు రమణారెడ్డి, ఉప సర్పంచ్ విక్రం నాయకులు రాజేశ్వర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి,సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మీరు, నేను కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల మార్చి 01 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండలం కల్లేడ, సోమనపల్లి గ్రామాలలో మీరు నేను కార్యక్రమంలో భాగంగా ఉదయాన్నే వాడవాడ తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ



వారి సమస్యలను తెలుసుకుంటూ చాలా సమస్యలు అధికారుల ద్వారా అక్కడికక్కడే పరిష్కరిస్తూ వార్డుల్లో పర్యటించి ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులు సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి,9 మంది ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన చెక్కులను అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. అనంతరం గ్రామ, మండల నాయకులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ చైర్మెన్ డా. చంద్రశేఖర్ గౌడ్, గ్రామ, మండల నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సైఫ్ మీద కఠిన చర్యలు తీసుకోండి

### హిందూ వాహిని ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్‌కి వినతి పత్రం

**హుస్నాబాద్ మార్చి 01 (ప్రజామంటలు):** హిందూ వాహిని ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ దేవేంద్ర కి సైఫ్ మీద కఠిన చర్యలు తీసుకుని డాక్టర్ ధరావత్ ప్రీతికి న్యాయం చేయాలని రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది అమ్మాయిల పైన జరుగుతున్న అకృత్యాలను హత్యలను నిర్మూలించడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని హిందూ వాహిని డిమాండ్ చేస్తుంది సైఫ్ ర్యాగింగ్ పేరుతో ప్రీతిని



వేధింపులకు గురి చేస్తున్నాడని ప్రిన్సిపల్ హెచ్ ఓ డి లకు ఫిర్యాదు చేసిన కూడా పట్టించుకోని ప్రిన్సిపాల్ హెచ్ ఓ డి లను సస్పెండ్ చేయాలని హిందు వాహిని డిమాండ్ చేసింది. అమ్మాయిలకు న్యాయం జరిగేలా వెంటనే చర్యలు తీసుకోవాలి చనిపోయిన డాక్టర్ ధరావత్ ప్రీతి కుటుంబానికి న్యాయం జరగాలని హిందూ వాహిని సూచించింది. ఇట్టి వినతి పత్రాన్ని హుస్నాబాద్ డిప్యూటీ తాసిల్దార్ దేవేంద్ర, హిందు వాహిని నాయకులు పూదరి వెంకటేష్ గౌడ్, జిల్లా సహసంయోజక్ , ఎర్రబెల్లి ప్రశాంత్ పట్టణ సంయోజక్, పనీర్ భాస్కర్ పట్టణ సహ సంయోజక్ ,ఇంకా నాయకులు విష్ణు మవుటమ్ సంపత్ లు కలిసి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది.

# విద్యారంగంలో పెడధోరణలపై కొరడా ఝుళిపించాలి!

విద్యారంగం భ్రష్టు పట్టిపోతోంది. విద్యార్థుల్లో ఒత్తిడి పెరుగుతోంది. వారిలో మానసిక ఆందోళన పెరుగుతోంది. ప్రశాంత వాతావరణంలో విద్యను ఆస్వాదించే అవకాశాలు లేకుండా పోయాయి. విద్య మొత్తం ఒత్తిడిలోనే సాగుతోంది. ఎల్‌కెజి నుంచి...పిజి వరకు అంతా ఒత్తిడిమయంగా మారింది. దీనికితోడు విద్యలో నైతిక విలువలు లోపించాయి. నైతిక విలువలను నేర్పే పాఠ్యాంశాలు చిన్ననాటి నుంచే నేర్పించాల్సిన గురువులు..పిల్లలను కేవలం పుస్తక పురుగులుగా తయారు చేస్తున్నారు. బట్టీ పట్టించే విధానాలు ఎక్కువయ్యాయి. విషయ పరిజ్ఞానం లేకుండా చేస్తున్నారు. విద్ఆయర్థుల్లో సోదరభావం నశించింది. ఇతరలును గేలిచేయడం లేదా వేదించడం ఎక్కువయ్యింది. అలాగే కాలేజీకి చదువుల కోసం కాఉండా అమ్మాయిలను ట్రాప్ చేయాలని వస్తున్నవారు కూడా ఉంటున్నారు. ఇలాంటి మృగాళ్లతో అమ్మాయిలకు రక్షణ లేకుండా పోతోంది. బేటీపడావో..బేటీ బచావో అన్నది నినాదంగానే మిగిలింది. ఇకపోతే ప్రభుత్వాలు కూడా విద్యా వ్యవస్థలో ఏం జరుగుతోందో పెద్దగా పట్టించుకోవడం లేదు. పాఠశాలలు, కళాశాలల్లో ఏం జరుగుతుందో గమనించడం లేదు. ఆరోపణలు వచ్చినా.. ఆత్మహత్యలు, వేధింపులు, మర్డర్ కేసులు వరుసగా కలవరపెడుతున్నా కఠిన చర్యలకు ఉపక్రమించడం లేదు. కారణాలను అన్వేషించడం లేదు. మెడికో ప్రీతిని సీనియర్ మెడికో సైఫ్ అన్న దుర్మార్గుడు టార్చర్ పెట్టడంతో ఆమె ఆత్మహత్యచేసుకుంది. ప్రేమ కోసం ఓ యువకుడు తోటి స్నేహితుడు నవీన్‌ను కిరాతకంగా చంపేశాడు. మరో ఇంజనీరింగ్ విద్యార్థిని రక్షితను ర్యాగింగ్ చేయడంతో ఆత్మహత్య చేసుకుంది. తాజాగా సాత్విక్ అనే ఇంటర్ విద్యార్థి కాలేజీలో ఆత్మహత్య చేసుకున్నాడు. ఇలా పిల్లల జీవితం అర్థాంతరంగా ముగియడం అన్నది తల్లిదండ్రులకు కడుపుకోతగా మిగులుతోంది. తమ పిల్లలు క్షేమంగా, ప్రయోజకులుగా తిరిగి వస్తారన్న నమ్మకం లేని విద్యా వ్యవస్థలో మనం బతుకుతున్నాం. కార్పోరేట్ కాలేజీలు, స్కూళ్లలో దోపిడీలు జరుగుతున్నా ప్రభుత్వాలు మిన్నకుంటున్నాయి. వారినుంచి పెద్దమొత్తంలో వసూళ్లకు మరిగిన అధికారులు, నాయకులు వారికి వత్తాసుగా నిలుస్తు న్నారు. ఫీజులు కట్టించుకోవడం..ఒత్తిడి పెంచడం, ఆత్మహత్య చేసుకుంటే మిన్నకుండడం అలవాటుగా చేసుకున్నారు. ఇతంటి దౌర్భాగ్యం నిత్యం మనం కళ్లారా చూస్తున్నాం. నిజానికి మెడికో ప్రీతి విషయంలో సీనియర్ విద్యార్థి వేధింపులపై ఫిర్యాదు అందగానే కఠినంగా వ్యవహరించి ఉంటే ఇలా జరిగి ఉండేది కాదు. ఘటన జరిగిన తరవాత కఠినంగా హెచ్చరించడం కాదు...ఘటనలు జరక్కుండా కఠినంగా ముందే హెచ్చరి కలు జారీచేయాలి. ర్యాగింగ్‌కు పాల్పడే వారిని చదువుకు దూరం చేయాలి. అలాంటి వారి తల్లిదండ్రలును పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించాలి. కానీ అలా జరగడం లేదు. సైఫ్ అయినా సంజయ్ అయినా ఊరుకు నేది లేదని కఠినంగా ప్రకటించిన మంత్రివర్యులు కెటిఆర్ ..ముందస్తు చర్యలకు దిగాలి. నారాయణ, చైతన్య లాంటి కాలేజీలపై వస్తున్న ఆరోపణలపై స్వయంగా విచారణ చేయాలి. రాజకీయాలు ఆపి అలాంటి సంస్థల పట్ల కఠినంగా వ్యవహరించాలి.. ఫీజులు మొదలు వేధింపుల వరకు ఎలాంటి అక్రమాలు జరిగినా ఈ ప్రభుత్వం దేశభవిష్యత్తు తరగతి గదులలోనే రూపుదిద్దుకొంటుందని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అన్నారు. కానీ ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న దయనీయ పరిస్థితులకు



ఊరుకోదన్న సంకేతాలు ఇవ్వాలి. కానీ అలా జరగడం లేదు. నిజానికి ఇవన్నీ చాలా సీరియస్ సమస్యలు. వీటిని పరిశీలించి...ఇలాంటి ఘటనలు జరక్కుండా కఠినంగా వ్యవహరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. ఇది ఏ ఒక్క నగరానికో లేదా రాష్ట్రానికో పరిమితం కావడం లేదు. తాజాగా జరుగుతున్న ఘటనలు అద్దం పడుతున్నాయి. పిల్లల భవిష్యత్తు ఎంత ఘోరంగా ఉండబోతోందో అర్థం అవుతుంది. నైతికతలేని విద్యకు వ్యతిరేక విధానాలకు ముగింపు పలకాలి. వ్యాపారంగా మారిన విద్య కారణంగా పేదలకు, సామాన్యులకు ఉచితంగా అందుబాటులోకి రాకుండా చేస్తున్నారు. లక్షలు పోసి చదువులు కొనడంతో పాటు.. పిల్లను పొట్టన పెట్టుకుంటున్నా ప్రభుత్వాల్లో చలనం కానరావడం లేదు. ఇలా ఎంతకాలం మిన్నకుండాలో చర్చించాలి. విద్యార్థుల మధ్య అంతరాలు పెంచే ప్రైవేటు విద్య క్రమంగా కోరలు చాస్తోంది. కులాలవారీ విద్యను నేర్పడం అవసరమా అన్నది పాలకులు ఆలోచన చేయాలి. అమెరికా,యూరప్ వంటి దేశాల్లో మాదిరిగా ఇక్కడ అందరికీ ఒకేరకమైన విద్య అందుతుందా అన్నది ఆలోచన చేయాలి. విద్యారంగంలో చోటుచేసుకొంటున్న మార్పులే కావచ్చు..పెడధోరణులే కావచ్చు..పసిగట్టి పరిష్కరించాల్సింది పాలకులే. లేదా మేధావుల సూచనలను అయినా పాటించాలి. రాజ్యాంగం ఇచ్చిన ఉచిత విద్య హామీ గాలికి కొట్టుకుపోయింది. తాజాగా జరుగుతున్న విపరీత పరిణామాల నేపథ్యంలో ఎటువంటి విద్యావిధానం ఉండాలో, ఎలాంటి వాతావరణం కల్పించాలో చర్చించాలి. విద్యావంతులు, మేధావులు, వైస్‌ఛాన్సలర్లు, ప్రొఫెసర్లు, లెక్చరర్లు, టీచర్లు, తల్లిదండ్రులతో సెమినార్లు, చర్చలు నిర్వహించాలి. వారి అభిప్రాయాలు తీసుకోవాలి. రక్షణతో కూడిన విద్యను అందించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలి. విద్యాభివృద్ధిని ప్రభుత్వం ప్రాధాన్యతారంగంగా స్వీకరించాలని పలు సందర్భాల్లో మేధావులు పదేపదే స్పష్టం చేస్తున్నారు. విద్యను ప్రాధాన్యతాంశంగా స్వీకరించకపోగా దానికి ఏ మాత్రం విలువనివ్వటం లేదు. ఇకపోతే ప్రభుత్వాలు విద్య, వైద్య రంగాలకు అతి తక్కువ నిధులు కేటాయిస్తున్న తీరు కూడా ప్రైవేట్ దోపిడీకి ఉపకరించేలా తయారవుతున్నది. ఇది ఓ రకంగా ప్రభుత్వమే తన బాధ్యతలను విస్మరించేలా చేసుకుంటోంది. ఈ పెడధోరణలను పారద్రోలి నైతికతతో కూడిన..భవిష్యత్‌ను బంగారుమయం చేసే విద్య కోసం పాటుపడాలి.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## అమ్మ గ్రేట్

ఒక బాదం చెట్టు మీద కోతి తన పిల్లలతో నివసిస్తోంది. ఈ చెట్టు ఉరికి చివరిగానూ, అడవి మొదట్లోనూ ఉన్నది. కోతి తన ఆహారం కోసం అడవికి వెళుతుంది. వెళ్ళడానికి బద్ధకం అనిపిస్తే ఊర్లోకి వెళుతుంది. ప్రజలు వండుకున్న అన్నం చపాతీలు, చిప్స్, కూల్ డ్రింకులు నచ్చినవన్ని తిని పిల్లల కోసం ఇంటికి తిసుకెళుతుంది. పిల్లలు చిన్నగా ఉన్నాయని



ప్రతి సారి వెంట తిసుకురాదు. అప్పుడప్పుడు తీసుకు వెళుతుంది.

కోతి ఊర్లోకి వెళితే చాలా వెరైటి ఆహారం దొరుకుతుంది. ఊర్లో ఒక ఆంజనేయ స్వామి గుడి ఉన్నది. ఆ గుడికి భక్తులు బాగా వస్తారు. అక్కడ భక్తుల దగ్గర అరటి పండ్లు తీసుకోవచ్చు. ఆంజనేయ స్వామి గుడి కాబట్టి అక్కడ కోతుల్ని ఎవరూ కొట్టరు. కనీసం అదిలించను కూడా అదిలించరు. అప్పుడప్పుడు కోతి ఊర్లోని ఈ గుడికి వస్తుంది. అడవిలోని చెట్ల కాయలు బోర్ కొట్టినపుడు ఇలా వస్తుంది. ఇంకా గుడిలో కొబ్బరి చిప్పలు కూడా ఉంటాయి. అబ్బ! చాలా రుచిగా ఉంటాయి.

కోతి ఈ మధ్య తన పిల్లల్ని కూడా తీసుకొని వెళుతున్నది. ఏ చెట్టు కాయలు తినవచ్చు, ఏ చెట్టు కాయలు విషపూరితం అన్ని వివరంగా నేర్పుతున్నది. మెల్లగా అన్ని విషయాలు నేర్పాలి పిల్లలకు. అలా అడవిలోని విషయాలు నేర్పుతున్నది తల్లి కోతి.

ఒకసారి ఊర్లోకి కూడా తీసుకెళ్ళింది కోతి. చాలా పెద్ద పెద్ద చెట్లున్నాయి. ఇంకా కొంతమంది ఇళ్ళలో కుండిల్లో చెట్లు పెంచుకున్నారు. వాటిలో టమోటా, వంకాయ చెట్ల కాయలు కోసుకోవటం నేర్పింది తల్లి. మధ్యలో ఇంటి వాళ్ళు వచ్చి కొట్టబోతే తల్లి వాళ్ళనే భయపెట్టింది. దెబ్బకి ఇంట్లోకి వెళ్ళి తలుపేసుకున్నారు వాళ్ళు. పిల్లలకు చాల నవ్వొచ్చింది. 'మానవులు ఎలా భయపడుతున్నారో అని నవ్వుకున్నాయి. పిల్ల కోతులు తల్లిని చూసి " గ్రేట్ మమ్మీ " అనుకున్నాయి.

గుడిలోని భక్తుల దగ్గర కొబ్బరి చిప్పలు, అరటి పండ్లు ఎలా నేర్పుగా తీసుకోవాలో నేర్పించింది పిల్లలకు. మనుష్యులు కొట్టకుండా నేర్పుగా తీసుకోవడం తెలియాలి. ఒకవేళ ఎవరైనా కొట్టబోతే వాళ్ళని భయపెట్టడం కూడా తల్లి చూపించింది. పిల్ల కోతులు భక్తులు చేతిలోని ప్యాకెట్లు చూపించి ఏమిటని అడిగాయి. " అవి అలుచిప్స్ " అన్నది తల్లి. 'మేమెప్పుడు తినలేదే' ఆశ్చర్యంగా అడిగాయి. " ఇంకా కుర్ కురే, వీల్స్, బనానా చిప్స్, బిస్కెట్స్, బూందీ చాల రకాలు తింటారి మనుష్యులు " అన్నది తల్లి కోతి.

అమ్మా నాకు 'కుర్ కురే' కావాలి అడిగింది పిల్ల. తల్లి నవ్వుకుంటూ వెళ్ళి 'కుర్ కురే' ప్యాకెట్ తెచ్చిచ్చింది. గబగబా తిన్నది పిల్ల చాలా బాగున్నాయమ్మా అన్నది. ఇంకో చిప్స్ ప్యాకెట్ తెచ్చి రెండో పిల్లకు ఇచ్చింది తల్లి. రెండు పిల్ల కోతులూ వాటిని తింటూ ఆనందంలో మునిగిపోయాయి. 'ఇవాల్టికి చూసింది చాల్లే' అంటూ తల్లి కోతి పిల్లలను తీసుకోని ఇంటికి వెళ్ళిపోయింది. ఒక వారం తర్వాత మరల పిల్లలకు చిప్స్, కుర్ కురే తినాలన్పించింది. అమ్మ నడిగితే ఈ రోజు,రేపు అంటూ దాట వేస్తోంది. ఒక రోజు అమ్మా బయటకు వెళ్ళగానే పిల్లలు రెండూ ఊర్లోకి వెళదామని అనుకున్నాయి. అది గుడికే వెళ్ళలనుకున్నాయి. చిప్స్, కుర్ కురే కోసం సాహసం చేద్దామనుకున్నాయి.

అనుకున్నట్లే ఒక రోజు రెండూ ఊర్లోని గుడికి వెళ్ళాయి. కొట్లోంచి ఒకామె బయటకు వస్తుంటే ఆమె చేతిలోని ప్యాకెట్ లాకెల్లాయి. దూరంగా గోడ మీద కూర్చొని పర పర ప్యాకెట్ చించాయి. గుప్పుమని కరం ఎగిరి ఆ రెండు కోతుల కళ్ళలో పడింది. కారం మంటకు పిల్ల కోతుల కళ్ళు మండసాగాయి. ఆ మంటకు పిల్ల కోతులు ఎగరసాగాయి. కళ్ళు రుద్దుకున్నా మంటలు తగ్గలేదు. ఏడుస్తూ లబో దిబోమని ఏడ్చాయి. అక్కడున్న నీటి తొట్టెలో పది కళ్ళు కడుక్కున్నాయి అయినా కళ్ళ మంట తగ్గలేదు. ఏడుస్తూనే ఇంటి దారి పట్టాయి.

కొద్దిదూరం వెళ్ళగానే తల్లి ఎదురొచ్చింది. పిల్లల్ని చూసి జరిగింది తెలుసుకుంది. మరల నీళ్ళతో కడిగింది. ఎడవకండని ఉరడించింది. ఎన్నో ఉపచారాల తర్వాత పిల్లలు కళ్ళు తెరిచాయి. పిల్లలు రెండూ తల్లిని హత్తుకున్నాయి. "ఈ కారం తింటారా మనుష్యులు " అంటూ బేలగా అడిగాయి.

తల్లి చెప్పింది "మనం ఆహారం ఏమిటన్నది కూడా తెలుసుకోవాలి. ప్యాకెట్లను నిదానంగా విప్పాలి. అప్పుడు కారం కళ్ళలో పడేది కాదు. ఏదైనా అనుభవాలే పాఠలు నేర్పిస్తాయి. పోనిలే ఇది మన మంచికే జరిగింది. ఇంకోసారి ఇలాంటి తప్పు జరగకుండా ఉంటుంది. ప్రతి విషయాన్నీ జాగ్రత్తగా పరిశీలించాలి. చిప్స్, కుర్ కురే లాంటివి ఎక్కువగా పిల్లల దగ్గరే ఉంటాయి. అది గమనించాలి. ఆ గుడి వెనక రూముల్లో ఉన్న వాళ్ళు అన్నం కూరలు వండుకుంటారు. దాని కోసం సరుకులు కొనుక్కుంటారు. వాళ్ల కూరల్లోకే ఈ కారం ప్యాకెట్ తిసుకెళుతున్నది ఆమె. పరిస్థితులు. పరిసరాలు పరిశీలించి తెచ్చుకోవాలి. కూల్ డ్రింకుల లాగే మద్యం ప్యాకెట్లు ఉంటాయి. చూసి తెలుసుకోవాలి ఈ సారి చూపిస్తాను. పిల్లలు ఆశ్చర్యంగా నోరు తెరిచి వింటున్నాయి.

వాటికీ తమ తల్లి ఎంతో గొప్పగా అనిపించింది. అమ్మకు ఎన్ని విషయాలు తెలుసు అనుకున్నాయి. "అమ్మా నువ్వు గ్రేట్ " అన్నాయి అమ్మను హత్తుకుంటూ !

– డా.. కందేపి రాణీ ప్రసాద్, సిరిసిల్ల.

# ప్రజల మనిషి శ్రీపాదరావు

## మార్చి 2...శ్రీపాద రావు జయంతి

దుద్దిళ్ళ శ్రీపాదరావు (మార్చి 2, 1935 – ఏప్రిల్ 13, 1999) సీనియర్ కాంగ్రెస్ శాసనసభ్యులు, శాసనసభ స్పీకరుగా పని చేశారు. 1935 సంవత్సరమలో మార్చి 2న కాటారం మండల ధన్వాడ గ్రామానికి చెందిన మాళి పటేల్ రాధా కిష్టయ్య, కమలా బాయి దంపతులకు జన్మించారు. అమ్మమ్మ వారు నివాసముండే నాగపూర్ లో పుట్టిన అయన ప్రాధమిక విద్య ధన్వాడ గ్రామంలో చేసి, ఎస్ఎస్‌సి వరకు మంథనిలోని బావ సువర్ణ చంటయ్య ఇంట్లో ఉండి పూర్తిచేశారు. ఇంటర్, డిగ్రీ హైదరాబాద్‌లో చేసిన తరువాత ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతి ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం కొన్ని రోజులు చేశారు. ఆ తరువాత నాగపూర్ లో న్యాయవాదిగా ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో ఎల్. ఎల్. బి. పూర్తి చేసి ప్రాక్టీసు పెట్టారు. తండ్రి మరణానంతరం స్వంత ఊరికి వచ్చిన శ్రీపాద వ్యవసాయమే వృత్తిగా చేసుకొని, గ్రామంలోనే ఉన్నారు.



స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామం నుండి సర్పంచ్‌గా పోటీ చేయా లని ప్రజలు ఒత్తిడి చేశారు. నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్న శ్రీపాద రాజకీయాల్లోకి అడుగిడాలని స్నేహితులు, హితులు ప్రోత్సాహించారు. ఆ దిశగా అడుగులు వేస్తూ పోటి చేసి మొదటిసారి సర్పంచ్ గా ఎన్నుకో బడ్డారు. వరుసగా మరో మారు ఆయనకే ప్రజలు మద్దతు పలకడంతో రెండవ సారి ఎన్నికయ్యారు. మహాదేవపూర్ సమితి అధ్యక్షునిగా ఎన్నికైన తరువాత ఎల్ ఎం బి ఛైర్మన్ పదవికి మంథని నుండి గెలిచారు. ఆయన రాజకీయ ఎదుగుదలకు ఎల్ ఎం బి బ్యాంకు ఛైర్మన్ ఎన్నిక ఎంతో సహకరించింది. దీంతో పూర్తిగా నియోజకవర్గానికే ఆయన సుపరిచితమైనారు. పదవివస్తే ముఖం చాటు చేసుకునే నాయకులకు భిన్నంగా అయన ప్రజల మధ్యనే ఉంటూ, వారి కష్ట, నష్టాలలో పాలు పంచుకొని ప్రజానాయకునిగా ఎదిగారు.

1984 ఎన్నికల్లో ఆయనకు కాంగ్రెస్ పార్టీ నుండి ఏమ్మెల్లెగా పోటి చేసే అవకాశం లభించింది. అప్పుడే పురుడు పోసుకున్న తెలుగు దేశం పార్టీ ప్రభావం, ఎన్టిఆర్ ప్రభంజనం ముందు శ్రీపాదరావు విజయం సాదించ గలుగుతారా? అనే అంశం పై స్వ, విపక్షాలలో చర్చ జరిగింది. తెలుగుదేశం, సంజయ్ విచార మంచ్ మధ్య ఎన్నికల ఒప్పందం కారణంగా మంథని శాసనసభ నియోజకవర్గం నుండి పోటిగా సంజయ్ విచార మంచ్ నుండి చంద్రుపట్ల రాజి రెడ్డి పోటీ పడ్డారు. వీరిద్దరి మధ్య గట్టి పోటి నెలకొనగా చివరకు శ్రీపాదరావు విజయం సాధించారు. కరీంనగర్ జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ తరపున మంథని ప్రాంత ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయనకు పి. సి.సి. సభ్యునిగా స్థానం కల్పించారు.

ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో మూడు సార్లు శాసన సభ్యులుగా ఎన్నికైన ఆయనకు శాసనసభ స్పీకర్ గా అన్ని పార్టీల మద్దతుతో పదవి అలంకరించారు ఆ పదివికి వన్నె తెచ్చారని ఎంతో మంది ప్రముఖుల, రాజకీయ విశ్లేషకుల ప్రశంశలు పొందారు. ఒకవైపు స్పీకర్ పదవి బాధ్యతతో నిర్వహిస్తునే మరోవైపు తన స్వంత నియోజకవర్గ ప్రజలను మాత్రం మరిచిపోకుండా, మరింత దగ్గరయ్యారు. విమర్శలకు వెరవకుండా, పొగడ్తలను లెక్క చేయకుండా, అభివృద్ధిపై దృష్టి సారిస్తూ ముందుకు కదిలారు. ఒక సామాన్య కుటుంబం నుండి ఎదిగిన రాజకీయ నాయకుడు కావడంతో ప్రజల కష్ట, సుఖాలు తెలిసిన మహాకితాబిచ్చారు.

1994 ఎన్నికల ముందు నక్సల్స్, పోలీసుల మధ్య జరిగిన ప్రత్యక్ష పోరు తీవ్రంగా ప్రభావం చూపింది. తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల్లో ఎన్నికలు ముగిశాయి. ఈ ఎన్నికల్లో శ్రీపాదరావు పరాజయం పాలయ్యారు. అయిన ఓటమి పాలయిన ప్రజలకు మాత్రం దూరం కాలేదు. వారి మధ్య లోనే ఉంటూ వారికి తన శక్తి మేరకు సేవ చేస్తూనే ఉంటూ వచ్చారు. తన ఓటమికి విమర్శ కూడా చేయకుండా హుందాగా వ్యవహరించి, తన ప్రజాభిమాన్ని మరింత చూరగొన్నారు. ప్రజల మధ్య ఉంటూ వారి బాగాగులను ఎల్లవేళలా యోచించే ఆయనను మృత్యువు నక్సల్స్ రూపంలో కబళించింది.

1999 ఏప్రిల్ 13న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమంతటా విషాద ఛాయలు అలుముకున్నాయి. మంథని ప్రాంతమంత శోక సాగరంలో మునిగి పోయింది. మహాదేవపూర్ మండలం అన్నారం కు తన అనుచర వర్గంతో వెళ్లి వస్తున్న క్రమంలో మార్గమధ్య లోని అడవుల్లో శ్రీపాదరావు వాహనాన్ని నక్సల్స్ ఆపివేసి, ఆయనతో మాట్లాడాలని చెప్పి లోపలి తీసుకెళ్ళి తుపాకి తూటాలతో విగత జీవున్ని చేశారనే వార్త తెలవగానే ప్రజలలో నక్సల్స్ పై ఆక్రోశం ఒక్కసారిగా ఉప్పెనల బయటికి వచ్చింది. ప్రజా నాడి అయిన శ్రీపాదరావును హత మార్చిన విషయం తెల్సుకున్న ప్రజలు నక్సల్స్ ను ఎవరిపైన మీ యుద్ధం ప్రజల పైననా? ప్రజా హృదయం పైననా?" అంటూ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. ఎన్నడు అపకారాన్ని తలపెట్టని నాయకున్ని నిష్కారణంగా హత మార్చిన నక్సల్స్ పై విమర్శలు వెల్లు వెత్తాయి.

రాజకీయంగా అనిశ్చిత పరిస్థితి నెలకొంది. ప్రజల కోసం తుపాకులు పతి పోరు బాట పట్టినట్లు చెప్పుకొనే నక్సల్స్ ఇలాంటి దుశ్చర్యకు పాల్పడడం ప్రతి ఒక్కరు ప్రత్యక్షంగా విమర్శించారు. అప్పటి రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు సైతం హుటా హుటిన మార్చురీలో ఉన్న మృత దేహాన్ని చూసేందుకు తరలి వచ్చారు. నక్సల్స్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, వేల మందికి పైగా కన్నీటి పర్యంతమై శ్రీపాదరావు అంత్య క్రియల్లో పాల్గొన్నారు. అనంతరం పీపుల్స్ వార్ అగ్రనాయకత్వం, కేంద్ర కమిటీ సబ్యుడు సంతోష్, శ్రీపాదరావును హతమార్చడం నక్సల్స్ యొక్క చారిత్రాత్మక తప్పిదం అని పేర్కొన్నాడు . ఒక ప్రజా నాయకున్ని అన్యాయంగా చంపామంటూ తప్పును ఒప్పుకునారు.



-ఆర్కె సంగనభట్ల
9440595494

# "గోల్డెన్ ఉమెన్ ఆఫ్ ఇండియా " - భారత కోకిల సరోజినీ నాయుడు

సరోజినీ నాయుడు స్త్రీ జాతి ఆణిముత్యం, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, గొప్ప ఉపన్యాసకురాలు, సంఘసేవకురాలు, విద్యావేత్త, గాయని, భారతదేశ తొలి మహిళా గవర్నర్. ఇంకా భారత కోకిల గా ప్రసిద్ధి చెందిన ఈమె "బహుముఖ ప్రజ్ఞాశాలి" అన్న పదానికి సరికొత్త అర్థాన్నిచ్చిన ఈమె భారత దేశం గర్వించదగ్గ ఉత్తమోత్తమమైన మహిళ. అలాగే "హిందూ ముస్లిం భాయి భాయి అనే నినాదంతో" మతసామరస్యాన్ని కాపాడిన మహనీయురాలు. ఇంకా 'మానవ సేవే మాధవ సేవ' అని నమ్మి సామాజిక, సేవా రంగాల్లో విశేష కృషి చేసిన ఈ ధీరవనిత.

శ్రీమతి సరోజినీ నాయుడు 1879 ఫిబ్రవరి 13న అఘోరనాధ చెటోపాధ్యాయ, వరదా సుందరిదేవి దంపతులకు హైదరాబాద్ లో జన్మించారు. బెంగాల్‌కు చెందిన అఘోరనాథ్ ఛటోపాధ్యాయ వృత్తిరీత్యా హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. ఈనాటి నిజాం కాలేజీలో అప్పట్లో మొట్టమొదటి ఉపాధ్యాయుడుగా పనిచేశారు. తల్లి చక్కని రచయిత్రి. సరోజినీ దేవికి ఐదుగురు సోదరులు, ముగ్గురు సోదరీమణులు. ఇంట్లో అందరూ మంచి విద్యావంతులు కావడం వల్ల వాళ్ళ ఇంట్లో జరిగే చర్చలు ఎంతో విజ్ఞానదాయకంగా ఉండేవి. సరోజినిదేవి చదువులో ఎప్పుడూ ముందంజలో ఉండేది. పన్నెండేళ్ళ వయసులోనే మెట్రిక్యులేషన్ పరీక్ష రాసి రాష్ట్రంలోనే ప్రథమంగా నిలిచారు.

సరోజినీ దేవికి చిన్నతనం నుంచి కవిత్వంపై మక్కువ ఎక్కువ. పదమూడేళ్ళ వయసులో ఆమె "సరోవర వాణి" అనే పుస్తకాన్ని రచించారు. ఇంగ్లాండు, ఇటలీ, స్విట్జర్లాండ్ వంటి దేశాలు తిరిగి ఎందరో రచయితలను, రచయిత్రులను, మేధావులను, రాజకీయ నాయకులను కలిసి వారి నుండి ఎన్నో మంచి విషయాలను సేకరించింది. ఆ పరిజ్ఞానంతో ఇంగ్లీషులో ఎన్నో రచనలు చేశారు. వాటిల్లో "బర్డ్స్ ఆఫ్ టైం, ది గోల్డెన్ థ్రెషోల్డ్, ది బ్రోకెన్ వింగ్స్" రచనలు ప్రాచుర్యం పొందాయి.

సరోజినీ దేవి 1898లో ఇండియాకు తిరిగి వచ్చిన అనంతరం హైదరాబాదులో ముఖ్య వైద్యాధికారిగా ఉన్న శ్రీ ముత్యాల గోవింద రాజులు నాయుడు గారిని శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు గారి ఆధ్వర్యంలో ఆదర్శ వివాహం చేసుకున్నారు. వీరికి ఒక కొడుకు, ఇద్దరు కూతుళ్లు. బ్రిటిష్ పాలనలో శాంతి, స్వాతంత్ర్యం లేకపోవడాన్ని సహించలేని ఆమె ప్రజల్లో విప్లవభావాలు రేకెత్తించడానికి ఆమె ఆనాటి జాతీయ కాంగ్రెసు సంస్థలో గోపాలకృష్ణ గోఖలే నాయకత్వంలో ఉద్యమాలు నిర్వహించారు. వీరు మహిళాభివృద్ధికి ఎంతో కృషి చేస్తు మహిళలకు విద్య అవసరమని చక్కటి సభలు సమావేశాలు నిర్వహించి మహిళల్లో చైతన్యం తీసుకువచ్చారు. అలాగే స్వాతంత్ర పోరాటంలో



భాగంగా 1915లో ముంబైలో జరిగిన కాంగ్రెస్ మహాసభలకు, 1916లో లక్నోలో జరిగిన కాంగ్రెస్ సభలో పాల్గొన్నారు. అన్ని ముఖ్య పట్టణాల్లో తిరుగుతూ అద్భుతమైన ప్రసంగాలు చేశారు. అనేక విషయాలపై ఎంతో మృదువుగా మాట్లాడుతూ ప్రజల్లో దేశభక్తిని నూరి పోశారు. "నీకు అన్యాయం జరిగితే దేశానికి అన్యాయం జరిగినట్లే" అని నినదించారు. ఇలా అన్యాయాన్ని ఎదిరిస్తూ మహాత్మా గాంధీకి విశ్వాస పాత్రులురాలిగా ఉంటూ స్వాతంత్రోద్యమంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారు. ఆమె స్వాతంత్ర్య ఉద్యమమే కాకుండా ఇంకా భారతీయ సంస్కృతి, స్త్రీ విమోచన కోసం, అస్పృశ్యతా నివారణ కోసం అనర్గళంగా ఉపన్యసించారు. అందరూ ఆమె భాషా పటిమకు, ఆమెలోని కోకిల కంఠానికి మెచ్చి ఆమెను "నైటింగేల్ ఆఫ్ ఇండియా"గా పిలిచేవారు. ఇంకా ఆమె దక్షిణాఫ్రికాలో కూడా భారతీయులు అనుభవిస్తున్న దుర్భర బానిసత్వాన్ని అర్థం చేసుకుని అక్కడి వారి హక్కుల కోసం పోరాడేందుకు దక్షిణాఫ్రికా వెళ్లి వారికి సేవ చేసింది. కెనడా, అమెరికా మొదలైన దేశాలకు కూడా 1928లో వెళ్లి భారతీయుల బానిసత్వం గురించి, వారి ఆశయాలు గురించి ప్రచారం చేసింది. 1929లో తూర్పు ఆసియా అంతా పర్యటించి విస్తృతంగా ప్రచారం చేసింది.

1931లో భారతీయ ప్రతినిధిగా లండన్ రౌండ్ టేబుల్ సమావేశాలకు వెళ్ళి అక్కడ కూడా ఆమె తన కోకిలకంఠాన్ని ఝుళిపించి తన వాగ్ధాటితో అందరినీ మంత్రముగ్ధులను చేసింది. అలాగే ఆమె 1942 లో క్విట్ ఇండియా ఉద్యమంలో చురుగ్గా పాల్గొని బ్రిటీష్ వారిని ఎదిరించిన కారణంగా 1945 వరకు ఆమెకు కారాగారశిక్ష విధించారు బ్రిటిష్ వారు. అయినా కూడా ఆమె ఏమాత్రం జంకకుండా బ్రిటిష్ వారి రాక్షస కృత్యాలకు బదులుగా వారిని భారత దేశం నుండి తరిమి కొట్టనిదే భారతమాత ఆత్మ శాంతించదని తన సందేశం ద్వారా గాంధీజీకి తెలియపరిచింది. ఇలా సరోజినీ నాయుడు దేశానికి చేసిన సేవలకి చక్కని గుర్తింపు నిస్తూ ప్రభుత్వం వారు ఉత్తరప్రదేశ్ గవర్నర్ పదవి నిచ్చి ఆమెకు సముచిత గౌరవం ఇచ్చారు. గవర్నర్ గా ఆమె అత్యుత్తమంగా సేవలందించిన త్యాగధను రాలు.

ఇంకా ఆమె తన పిల్లల విషయంలో కూడా వారి అభిరుచులకు అనుగుణంగా నడుచుకుంటూ తల్లిగా పిల్లల్ని క్రమశిక్షణతో పెంచడమే కాకుండా స్నేహితురాలిగా వారి సమస్యలను అర్థం చేసుకుని వారికి చక్కని సలహాలిచ్చేది. అలాగే ఆమె రాసిన పెద్దపెద్ద కవితలను కూడా పాఠ్యపుస్తకాల్లో పొందుపరిచి ఆమెకు చక్కని గుర్తింపు నిచ్చారు. రాజకీయ, సాంస్కృతిక, సాహిత్య, సేవా రంగాలలో అత్యుత్తమ సేవలు అందించిన ఈ "భారత కోకిల" శ్రీమతి సరోజని నాయుడు 1949 మార్చి 2న దివినుండి భువికేగారు. ఆమె నివసించిన ఇంటికి ఆమె తదనంతరం ఆమె తాను రాసిన మొదటి కవితా సంపుటి అయిన "ది గోల్డెన్ థ్రెషోల్డ్" అనే పేరు పెట్టారు. ఈ భవనం ఇప్పుడు 'హైదరాబాద్ యూనివర్సిటీగా' భాసిల్లుతుంది. ఇంకా ఈమె సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 1964లో ఆమె పేరున తపాలా బిళ్ళను విడుదల చేసి గౌరవం ఇచ్చింది.



– పింగళి భాగ్యలక్ష్మి,
గుంటూరు, 9704725609

# తెలుగుసాహితీ స్రష్ట ఖండవల్లి

తెలుగు సాహిత్యంలో ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం పేరు తెలియని వారు ఉండరు. ఆయన తెలుగు సాహిత్యానికి చేసిన సేవలు అపూర్వం. 1908 మార్చి1న ఆయన జన్మించారు. ఖండవల్లి లక్ష్మీరంజనం ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖలో 1936లో అసిస్టెంట్ లెక్చరర్‌గా ప్రవేశించి, రీడర్ అయి 1946లో ఆచార్యులై, 1964లో పదవీ విరమణ చేశారు. ఆయన ఉద్యోగంలో చేరేనాటికి తెలంగాణలో ఏ కళాశాలలో తెలుగు కానవచ్చేది కాదు. లక్ష్మీ రంజనం ఉస్మానియా పాలకవర్గంతో పోరాడి, అంచెలంచెలుగా డిగ్రీ స్థాయిలో బీఏ, బీఎస్సీ, బీకాం విద్యార్థులకు తెలుగును పాఠ్యక్రమంలో చేర్పించారు. మహామహులైన పండితుల్ని సంపాదకులుగా చేసి వెలువరించిన సంగ్రహాంధ్ర విజ్ఞాన కోశం సంపుటాలు తెలుగు భాషా సాహిత్యాలకు కీర్తి కళశాలు. ఉద్దండ సంస్కృతాంధ్ర విద్వాంసుల సహకారంతో



ప్రచురించిన ఎనిమిది ఆంధ్ర మహాభారత పరిష్కృత సంపుటాలు తెలుగు సాహిత్య భాండా గారానికి పెన్నిధిగా చెప్పుకోవచ్చు. ఆంధ్రుల చరిత్ర సంస్కృతి రచించిన ఘనుడు ఆయన . శిష్యుడైన బిరుదురాజు రామరాజు సంపాదకత్వంలో ఎంఏ విద్యార్థుల చేత వ్యాసాలు రాయించి 'మన చరిత్ర– సంస్కృతి' గ్రంథాన్ని వెలువరింప జేశారు. విద్యార్థులకు పథ ప్రదర్శనం చేసి నన్నయ, శ్రీనాథ పదకోశాలను నిర్మింపజేశారు. అంతేకాదు, 1950లోనే ఉస్మానియాలోనూ, ఇతరత్రానూ ఆంధ్ర అభ్యుదయ మహోత్సవాల్ని ఏటేటా జరపడం మొదలెట్టారు. కొడిగట్టుతున్న తెలుగు దీపానికి తైలం పోసి తెలంగాణలో తెలుగును సముజ్వలం చేశారు. ఖండవల్లి వేద విజ్ఞాన సంపన్నులు. ఆయన కృషి కారణంగా తెలంగాణలో 1956 నుంచి ప్రాచ్య భాషాధ్యయనంలో డిగ్రీ తరగతులు మొదలయ్యాయి. 1957 నుంచి ఓరియంటల్ కళాశాలలు సాయంకాలం పూట పనిచేసేలా ప్రారంభమయ్యాయి. ఇంగ్లీషు భాషా పరిచయం లేని పేదవిద్యార్థులు ఈ కళాశాలల్లో చదివి, ఎంఏ తెలుగు, సంస్కృతం పట్టాలు పొంది కాలేజీ లెక్చరర్లు కాగలిగారు. 1966లో తెలుగు మాధ్యమంలో సాయం డిగ్రీ కళాశాలను స్థాపించారు. 1960లో హైదరాబాదులో వేద పాఠశాలను ప్రారంభించి, తాను కూడా తరగతులు తీసుకునేవారు. కేవలం మాతృభాషకు, మాతృభాషా మాధ్యమానికి ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వడానికి ప్రాచ్య కళాశాలలు నెల కొల్పబడినవి. అప్పటి పెద్దలు దూరదృష్టితో నాటిన బీజాలు మహావృక్షాలై, చాలామంది తెలుగు పండితులను ఫలాలుగా అందించాయి.

## జగిత్యాల మున్సిపల్ పరిధిలో డబుల్ బెడ్ రూం ఇండ్లకు అర్హులైన లబ్ధిదారులు తమ ధృవీకరణ పత్రాలను ఈ నెల 2వ తేదీన అందజేయాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల మార్చ్1 (ప్రజా మంటలు):** జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్ రూం ఇండ్లను పొందడానికి అర్హులైన వారు తమ ధృవీకరణ పత్రాలను ఈ నెల 2 వ తేదీన జగిత్యాల పట్టణంలోనీ నటరాజ్ థియేటర్ ప్రక్కన గల ఆర్కే డిజి స్కూల్ నందు తమ వార్డు అధికారి లేదా వార్డు ఆర్పీకి అందజేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష తెలిపారు.



ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల పరిధిలోని డబుల్ బెడ్ రూం ఇండ్లను పొందడానికి అర్హులైన వారు ఆధార్ కార్డు జిరాక్స్(కుటుంబ సభ్యులందరి), ఓటర్ గుర్తింపు కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్ ,కుల ధ్రువీకరణ పత్రం జిరాక్స్ ,ఆదాయం ధ్రువీకరణ పత్రం జిరాక్స్ , బ్యాంక్ పాస్ బుక్ (తెలంగాణ గ్రామీణ బ్యాంకు తప్ప) , పాస్పోర్ట్ సైజు ఫోటోను జగిత్యాల పట్టణంలోనీ నటరాజ్ థియేటర్ ప్రక్కన గల ఆర్కే డిజి స్కూల్ నందు తమ వార్డు కౌంటర్‌లోని వార్డు అధికారి లేదా వార్డు ఆర్పీకి అందజేయాలన్నారు. ఒక వేళ కుల ధ్రువీకరణ, ఆదాయం ధ్రువీకరణ పత్రం లేని వారు మీ సేవలో దరఖాస్తు చేసుకొని వాటి యొక్క మీసేవ జిరాక్స్ ను తమ వార్డు అధికారికి లేదా ఆర్పికి ఇవ్వాలన్నారు. ఈ నెల 2 వ తేదీన ఉదయం 09.00 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు ధృవీకరణ పత్రాలను స్వీకరిస్తానని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు .
ఈ అవకాశాన్ని అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.



## జగిత్యాలలో విద్యుత్ ఉద్యోగుల భోజన విరామ ధర్నా

**జగిత్యాల మార్చ్ 01 (ప్రజా మంటలు):** విధ్యుత్ సంస్థలో పని చేస్తున్న అందరూ ఉద్యోగులకు ఒకే స్కేల్ జీతాఆలౌ ఇవ్వాలని, పే రివిజన్ కమీషన్ ఏర్పరచాలని, కేంద్ర రాష్ట్ర ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్‌ను ప్రొ రేట్‌గా ఇవ్వాలని, మరికొన్ని కోరికలను ఆమోదించాలని కోరుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలో మెటుపల్లి, జగిత్యాల డివిజన్ల ఉద్యోగులు భోజన విరామ సమయంలో ధర్నా నిర్వహించారు. ఇందులో విధ్యుత్ ఉద్యోగుల ఐక్యవేదిక ఛైర్మన్ జి చేరాలు, కొ ఛైర్మన్ ఎన్. రాంజీ, తదితరులు పాల్గన్నారు.

## సాత్విక్‌ను ఆస్పత్రికి తరలించకుండా నిర్లక్ష్యం

**కాలేజీ యాజమాన్యం తీరుపై విద్యార్థుల ఆగ్రహం**

**యాజమాన్యం ఒత్తిడితోనే ఆత్మహత్యచేసుకున్నాడు**

**కన్నీరుమున్నీరయిన సాత్విక్ తల్లి**

**హైదరాబాద్,మార్చి1(ప్రజామంటలు):** నార్సింగి శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్ విద్యార్థి సాత్విక్ ఆత్మహత్య వ్యయమారం రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తోంది. సాత్విక్ ఉరివేసుకున్న విషయం గమనించినా కళాశాల యాజమాన్యం కనీసం ఆసుపత్రికి కూడా తరలించలేదని మండిపడ్డారు. పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియాకు మృతదేహం తరలించారు. సాత్విక్ ఆత్మహత్యను నిరసిస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులు కాలేజీ వద్ద ఆందోళన చేపట్టారు. యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు విద్యార్థి మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థులు, కుటుంబీకుల ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాలేజ్ యాజమాన్యమే తన బిడ్డను పొట్టన పెట్టు కుందంటూ సాత్విక్ తల్లి ఆవేదన వ్యక్తం చేశారు. సాత్విక్ మృతిపై పలు సంచలన విషయాలను బయటపెట్టారు. నా కొడుకును కాలేజీ యాజమాన్యం తీవ్ర ఒత్తిడికి గురిచేసింది. ఏ సమస్య వచ్చినా సాత్విక్ తన అన్నయ్యకే చెప్పుకునేవాడు. కాలేజీ యాజమాన్యమే నా కొడుకు పొట్టనబెట్టుకుంది. ఏదైనా విషయంలో కాలేజ్‌లో కంప్లైంట్ ఇస్తే క్లాస్‌రూంలో నా కొడుకును అవమానించే విధంగా మాట్లాడేవారు. ఎవడ్రా నువ్వూ అంటూ ఇబ్బందులు పెట్టారు. కులం పేరుతో దూషించారు. నీ కులం ఎంటి.. నీ ఆస్తి ఎంత.. నా జీతంతో నీ ఆస్తి సరిపోతుందా అంటూ కృష్ణారెడ్డి, ఆచార్య, నరేష్ అనే ముగ్గురు టార్చర్ చేశారు. కాలేజ్‌లో ప్రతీ విద్యార్థిని టార్చర్ చేశారు. ఇంత జరిగినప్పటికీ ఒక్కరూ స్పందించలేదు. ఉదయం నుంచి ఆందోళన చేసినప్పటికీ పట్టించుకోవట్లేదు. మేము రావడంతో హాస్టల్ వార్డన్ పారిపోయాడు. ఫీజులు కట్టకపోతే కూడా ఇబ్బందులకు గురిచేశారు. ఫీజు ఇస్తేనే.. పరీక్షలు రాయనిస్తామని అనేవారు. లక్షల ఫీజులు కట్టి చదివించేది పిల్లలను పొట్టనబెట్టుకునేందుకా. కాలేజ్‌లో టార్చర్ ఎక్కువగా ఉందని సాత్విక్ స్నేహితులు కూడా చెప్పారు. వారందరికీ పాస్‌లిచ్చి ఇక్కడి నుంచి పంపించేశారు. మమ్మల్ని పట్టించుకునే నాధుడే లేదు అంటూ సాత్విక్ తల్లి ఆవేదన వ్యక్తం చేశారు.

## విద్యార్థి సాత్విక్ ఆత్మహత్యపై మంత్రి ఆరా

**సమగ్ర విచారణకు ఆదేశించిన సబిత**

**కుటుంబానికి కోటి పరిహారం చెల్లించాలన్న విద్యార్థులు**



**హైదరాబాద్,మార్చి1(ప్రజామంటలు):** నార్సింగి శ్రీచైతన్య కార్పొరేట్ కళాశాలలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్యపై విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి ఆరా తీశారు. విద్యార్థి ఆత్మహత్యపై సమగ్ర విచారణ చేపట్టాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలుసుకోవాలని, పోలీసులు తమ దర్యాప్తును కొనసాగించాలని స్పష్టం చేశారు. వీలైనంత తొందరగా విచారణ నివేదిక అందించాలని ఐఏఎస్ అధికారి నవీన్ మిట్టల్‌ను మంత్రి సబితా ఇంద్రారెడ్డిస ఆదేశించారు. ఒత్తిడి వల్లే సాత్విక్ ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారని విద్యార్థులు ఆరోపించారు. సాత్విక్ తల్లిదండ్రులతో కలిసి విద్యార్థులు ఆందోళనకు దిగారు. కాలేజీ సిబ్బంది తీరుపై సాత్విక్ తల్లిదండ్రులు మండిపడుతున్నారు. కాలేజీ సిబ్బంది తీరువల్లే సాత్విక్ ఆత్మహత్య చేసుకున్నాడని తోటి విద్యార్థులు ఆరోపించారు. సాత్విక్ తల్లిదండ్రుల ధర్నాకు విద్యార్థి సంఘాలు మద్దతు తెలిపాయి. దీంతో నార్సింగ్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. సాత్విక్ కుటుంబానికి న్యాయం చేయాలంటూ డిమాండ్ చేశారు. కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని పట్టుబట్టారు. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని విద్యార్థి సంఘాలను అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు మృతుడి తల్లిదండ్రులు కాలేజీ ముందే బైఠాయించి న్యాయం కోసం డిమాండ్ చేశారు. దీంతో కళాశాల ముందు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భారీగా పోలీసులు మోహరించారు.





# సనాతన సాంప్రదాయాల సిరి ధర్మపురి

## ధర్మపురి క్షేత్రంలో మార్చి 3 నుండి 15వరకు బ్రహ్మోత్సవాలు

కోరిన కోర్కెలు తీర్చే ధర్మపురి లక్ష్మీ సమేత నారసింహ (యోగ, ఉగ్ర), శ్రీ వేంకటేశ్వర బ్రహ్మోత్సవాలు మార్చి ఈవ తేదీ నుండి 15వ తేదీ వరకు సాంప్రదాయ రీతిలో జరుగనున్నాయి. సర్వ దేవతా మూర్తులను కలిగి 'ధర్మపురిని దర్శిస్తే యమపురి ఉండదు' అని విఖ్యాతి నందిన ప్రాచీన చరిత్ర, పౌరాణిక ప్రాధాన్యత కలిగిన ధర్మపురి క్షేత్రంలో ఏటా ఫాల్గుణ శుక్ల ఏకాదశి నుండి 13రోజులు వరుసగా స్థానిక దైవాల వార్షిక ఉత్సవాలు సాంప్రదాయ రీతిలో నిర్వహించడం అనాదిగా ఆచరణలో ఉంది.

**"భూషణ వికాస శ్రీ ధర్మపుర నివాస,**
**దుష్ట సంహార నరసింహ దురితదూర"** అనే మకుటంతో భక్తాగ్రేసరుడు శేషప్ప (కాకుస్తం శేషా చలదాసు) రచించిన నరసింహ శతకంలోని పద్యాల మాధుర్యాన్ని ఆస్వాదించని తెలుగు వారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. భారతీయ ప్రాచీన ఆర్ష విద్యా సభ్యతా సంస్కృతులకు పట్టు కొమ్మగా, హైందవ సనాతన సంప్రదాయాలకు కేంద్ర బిందువుగా, పవిత్ర గోదావరి నదీ తీరాన వెలసి ఆస్తిక ప్రపంచానికి వరదాయిగా, భక్తి ముక్తి ప్రదాయినిగా విరాజిల్లుతున్నది... సుప్రసిద్ధ ప్రాచీన ధర్మపురి పుణ్యతీర్థం.

అవిభక్త కరీంనగర్ జిల్లా కేంద్రానికి 71 కిలోమీటర్ల ఉత్తరాన, ప్రస్తుత జగిత్యాల జిల్లా కేంద్రానికి 27 కిలోమీటర్ల ఈశాన్యన, తెలంగాణ లోని సుప్రసిద్ధ పుణ్యక్షే త్రంగా, దక్షిణ కాశీగా, నవనారసింహ క్షేత్రాలలో ఉత్కృష్టమైనదిగా, పౌరాణిక, ఐతిహాసిక, చారిత్రక ప్రాధాన్యతను సంతరించుకున్నది క్షేత్ర రాజం. ప్రధానంగా శివకేశవుల నిలయమై, అపురూపమైన బ్రహ్మ, యమ ధర్మరాజు దైవాలతో త్రైమూర్త్య క్షేత్రంగా, శ్రీలక్ష్మీనర సింహ, రామలింగేశ్వర ఆలయాలు, మసీదు అనాదిగా పక్కపక్కనే కలిగి, పలు క్రైస్తవ ప్రార్థనా మందిరాలతో... వైష్ణవ, శైవ ముస్లిం, క్రైస్తవ మత సామరస్యానికి ప్రతీకగా నిలచి ఉన్నదీ గోదావరీ తీరస్త పుణ్యతీర్థం.

బ్రహ్మండ, స్కంధ పురాణాలలో, మడికి సింగన పద్మ పురాణంలో, చెరికొండ ధర్మన్న చిత్ర భారతంలో, కొరవి గోపరాజు సింహాసన ద్వాత్రింశికలో, ఏకామ్రనాథుని ప్రతాపరుద్ర చరిత్రలో, నృసింహ దాసు మైరావణ చరిత్రలో, పోతనా మాత్యుని నారాయణ శతకంలో, పింగళి సూరనా ర్యుని కళాపూర్ణోదయంలో, శేషాచలదాసు... నరహరి, నృసింహ, నృకేసరి శతకాలలో, కాకతీయా నంతర శాసనాలలో, మధ్యయుగ దాన పత్రాలలో ధర్మపురి క్షేత్ర ప్రాశస్త్యం ప్రశంసించ బడింది.

పూర్వం ధర్మవర్మ మహారాజు ధర్మదేవత భక్తుడై, ప్రజలను ధర్మ కార్యోన్ముఖులను చేయడానికి చేసిన తపస్సు ఫలితంగా "ధర్మపురి" నామాంకితయై, నృసిం హుడు భక్తుల కోర్కెల తీర్చేందుకై ఇచ్చట వెలసి యున్నాడని, పురాణాలు స్పష్ట పరుస్తు న్నాయి. గౌతమ మహర్షి, తన బ్రహ్మహత్య పాతకాన్ని పోగొట్టు కునేందుకు పరమశివుని గూర్చి తపస్సు చేసి, ఆయన జటాజూటం నందు గల "గంగా దేవి"ని ధర్మపురికి రప్పించినందున "గౌతమి" "గోదావరి" అని నదీ పేర్లు వచ్చినట్లు స్థల పురాణం విశదపరుస్తున్నది. శ్రీరామచంద్ర స్థాపిత రామేశ్వరాలయం, అక్కపెల్లి రాజేశ్వరాలయం, శ్రీరామాలయం, దత్తాత్రేయ, గౌతమేశ్వర, శ్రీసాయి శివ బాలాజీ, అయ్యప్ప, ప్రసన్నాంజనేయ, భక్తాంజనేయ, యమ ధర్మరాజు, సంతోషిమాత, సత్యవతీ, మహాలక్ష్మి మందిరాలు ప్రత్యేకతను కలిగి ఉన్నాయి. రామాయణ, భారత, భాగవతాది పురాణ ఘట్టాలు చెక్కబడిన నృసింహాల యపు కాకతీయుల శిల్పకళకు అద్దం పట్టే కళ్యాణ మంటపం, శివాలయం లోని గణేష చండిక, సప్తమాతృకలు, నల్లశనపు రాతిపై సమంశ పద్ధతిలో చెక్కబడిన శ్రీరామలక్ష్మణ, సీతాదేవిల విగ్రహాలు మిగుల మనోజ్ఞమై ఉన్నాయి.

ధర్మపురి క్షేత్రం మొదట జైన, బౌద్ధ యుగము లందు ఆర్ష విద్య ప్రచార కేంద్రమై, విధర్భ రాజ్య పోషణలో మున్యాశ్రమంగా ఉండేది.



తర్వాత శాతవాహన, బాదామి చాళుక్య, రాష్ట్రకూట, కళ్యాణి చాళుక్య, కాకతీయ, రేచర్ల వెలమల మరియ నిజాం రాజుల ఏలుబడిలో అద్వితీయ వైభవాన్ని అనుభవించింది. ప్రతాప రుద్రుని కాలంలో ఢిల్లీని ఏలిన అల్లావుద్దీన్ ఖిల్జీ సేనాని మాలిక్ నాయబ్ కాఫూర్ సైన్యం క్రీస్తు శకం 1309లో ఇందూరు (నిజామాబాద్) మీదుగా కాకతీయులపై దండెత్తిన సమయంలో ఇచ్చటి నరసింహ ఆలయం, రామేశ్వరాలయాలను ధ్వంసం చేసినట్లు చరిత్ర చెబుతున్నది. 14వ శతాబ్ది మూడవ పాదంలో నారాయణాశ్రమ స్వామి అనే సన్యాసి, నాటి రామగిరి పాలకుడైన ముప్ప భూపతి సేనాని కేశనమంత్రి సాయంతో నారాయణ పురమను మఠంను స్థాపించి, భాష్మణులకు గృహములను నిర్మింపజేసి, అన్న సత్రాన్ని నెలకొల్పారు. 1724-50 మధ్య ధర్మపురి వాసులు తిరిగి నృసింహాలయాన్ని నిర్మించారు.

### క్షేత్ర ప్రాశస్త్యం

అద్వితీయ మహిమాన్వియైన ధర్మపురి క్షేత్రమున యాత్రికుల సౌకర్యార్థం నివాస స్థానములను కట్టించు వారు భగవత్కటాక్షమున ఉత్తమ భవనముల పొందగలరని, ఇచ్చటి జీర్ణమందిర ములను ఉద్ధరించు వారు వైకుంఠమునందు ఉత్తమ సుఖములను అనుభవించ గలరని, శ్రీనృసింహుని పూజ కొరకు పూల చెట్లను పెంచు వారు నందనాది వనములతో సౌఖ్యములను అనుభవించగ లరని, శ్రీనృసింహు శౌల్యన్నమును, దధ్యన్నమును మరియు పులిహోరను నైవేద్య మిడు వారు అన్నదాతలై భగవత్కటాక్షమునకు పాత్రులగుదురని, నృసింహుని ప్రీతికై క్షేత్రమున బ్రహ్మణులకు భూదానం, గోదానం మరియు హిరణ్యాది దానముల నొసంగువారు ముందు జన్మమున సార్వభౌము లగుదురని, క్షేత్రమున దీనాదులకు, దంపతులకు, బ్రహ్మచారులకు పశు పక్ష్యాదులకు అన్నదాన మొనర్చినచో, నృసింహ కటాక్షమున వారి వారి పితృ దేవతలు మోక్షమును పొంద గలరని, శౌనకాది మహర్షులకు నైమిషారణ్యము నందు సూత పౌరాణికులు వివరించినట్లు స్కంధ పురాణాంతర్గత ధర్మపురి క్షేత్ర మహాత్మ్యం విశద పరుస్తున్నది.

### నరసింహ అవతార ప్రత్యేకత

రామకృష్ణాది అవతారములవలె గాక, నిర్యాణం లేని శాశ్వత అవతారమైన శ్రీనరసింహుని జయంతి, హిందూ పండగలలో అత్యంత ఆధ్యా త్మిక ప్రాధాన్యత నొందింది. వైశాఖ శుద్ధ చతుర్దశి పుణ్య తిథియందు ఉద్భవించిన నారసింహుని పూజలతో, అకాల మృత్యుభయ ముండదని, దుష్ట గ్రహ బాధలు, పైశాచిక చేతబడుల ప్రయోగాలను తిప్పికొట్టే శక్తి నారసింహ మంత్రానికి గల దని భక్తుల, సాంప్రదాయాచరణాసక్తుల ప్రగాఢ విశ్వాసం. "ఉగ్రం వీరం మహావిష్ణుం జ్వలంతం సర్వతో ముఖం: నృసింహం భీషణం భద్రం మృత్యుమృత్యుం నమామ్యహం" అనే మంత్రంతో నరసింహ స్వామిని పూజిస్తే శతృ జయం కలుగుతుంది. పగలు రాత్రి కాని సంధ్యా సమయాన, నరుడు జంతువు కాని రూపంతో, భూమ్యాకాశాలు కాని తొడలపై, సజీవము నిర్జీవ మూ కాని చేతిగోళ్ళతో, హిరణ్య కశిపుని చీల్చి భక్త జన రక్షకుడై, సుదర్శన, శంఖ, చక్ర, ఖడ్గ, అంకుశ, పాశు , పరశు, ముసల, కులిశ, పద్మాదులను కలిగి గదాధరుడై ప్రకాశించిన ఉగ్రనారసింహ అవతార తత్వం మిగతా అమారాలకు భిన్నం..

### 13రోజుల బ్రహ్మోత్సవాలు

ఈ సంవత్సరం మార్చి 3 వతేదీ శుక్ర వారం నుండి 15వ తేదీ బుధ వారం వరకు, ప్రధానంగా మార్చి 4వ తేదీ గోధూళి సుముహూర్తంలో స్వామి వారల కల్యాణోత్సవం, 7,8,9, తేదీలలో వరుసగా... బ్రహ్మ పుష్కరిణీ (కోనేరు)లో సాయంత్రం శ్రీ యోగానంద నరసింహ, శ్రీ ఉగ్ర నరసింహ, శ్రీ వేంకటేశ్వర స్వామి వారల తెప్పోత్సవం, డోలోత్సవంబీ 12న సాయంత్రం రథోత్సవం, 13,14,15 తేదీలలో ముువ్వురు స్వామి వారల ఏకాంతోత్సవాలు ఘనంగా, సంప్ర దాయ రీతిలో జరుగనున్నాయి. నిత్య ఆరాధనలతో పాటు ప్రత్యేక, పూజా దికాలు నిర్వహించ నున్నారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాను సారం, జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా అధ్యక్షతన, దేవస్థానం ఏసీ, ఈఓ శ్రీనివాస్, అస్థాన వేద పండితులు బొజ్జా రమేశ శర్మ, ముత్యాల శర్మ, వివిధ ఆలయాల అర్చకులు, సిబ్బంది కార్యక్రమాల ఏర్పాట్ల నిర్వహణలలో నిమగ్నమై ఉన్నారు.



-ఆర్కె సంగనభట్ల
9440595494

## ఢిల్లీ నుండి బిజెపిని తరిమే రోజులు వచ్చాయి

**తెలంగాణకు ఏం చేశారో చెప్పాలి**

**కేంద్రం తీరుపై మండిపడ్డ మంత్రి జగదీశ్ రెడ్డి**



**నల్లగొండ,మార్చి1(ప్రజామంటలు):** బండి సంజయ్ విమర్శలతో తెలంగాణకు ఒరిగేదేమీ లేదని మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. తెలంగాణాకు బీజేపీ పార్టీ ఎం చేశారని ప్రజల్లోకి వెళు తున్నారన్నారు. మీ మాటలకు మోసపోయే జనం తెలంగాణలో లేరని అన్నారు. డబుల్ ఇంజిన్ పేరుతో చేస్తున్న ఆర్భాటాలతో ప్రయోజనం శూన్యమని పక్కనే ఉన్న కర్నాటక ప్రజలను అడిగితే తెలుస్తుందన్నారు. 2014 కు ముందు తెలంగాణ పరిస్థితి ఏంటి ...ఇప్పటి పరిస్థితి ఏంటో ప్రజలకు తెలుసన్నారు. కేంద్రంలోని ప్రభుత్వాన్ని మార్చాలని దేశ ప్రజలు కోరుకుం టున్నారన్నారు. దేశ ప్రజల ఆకాంక్ష నెరవేర్చ డానికి కేసీఆర్ ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఢిల్లీ కోట నుండి బీజేపీని తరిమెందుకే అన్ని రాష్ట్రాల నుంచి యాత్రలన్ని ఢిల్లీ వైపు సాగుతున్నా యన్నారు. రాష్ట్ర ప్రజలు బీజేపీ బండి సంజయ్‌ని పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల కంటే తెలంగాణా అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళ్తుందన్నారు. తెలంగాణాకు కేంద్రం ఏం చేసిందో సంజయ్ ప్రజలకు చెప్పాలన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల తెలంగాణా లాంటి పథకాలు ఉన్నాయా అంటూ మంత్రి ప్రశ్నించారు. పెంచిన పెట్రోల్, గ్యాస్ రేట్లు గురించి చెబుతారా అంబానీ, ఆదానిలు బాగు పడ్డారని చెబుతారా? అంటూ ఎద్దేవా చేశారు మంత్రి. తెలంగాణకు కేసీఆర్ ని మించి మోడీ ఏంచేశారో చెప్పాలన్నారు. బీజేపీ ఆటలు ఇంకా దేశంలో చెల్లవన్నారు. ఢిల్లీ నుండే బీజేపీని బయటకు తరముతుంటే ఇంకా కొత్త రాష్ట్రాల్లో అధికారం ఎక్కడి నుండి వస్తుందని ఎద్దేవా చేశారు. తాజాగా పెంచిన గ్యాస్ ధరలపై సమాధానం ఇచ్చుకోవాలన్నారు.

## కెసిఆర్ అండతో ఆలయాలకు పూర్వవైభవం

**తిరుమాలయపల్లిలో**

**శ్రీలక్ష్మీనారసింహ ఆలయ ప్రతిష్టాపన**

**చినజీయర్ స్వామి చేతుల మీదుగా ప్రారంభం**

**వరంగల్,మార్చి1(ప్రజామంటలు):** తెలంగాణ లోని పురాతన ఆలయాలకు పూర్వ వైభవం తీసుకోచ్చేందుకు సీఎం కేసీఆర్ అనేక చర్యలు తీసుకుంటున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సీఎం కేసీఆర్ దయవల్ల తెలంగాణలోని దేవాలయాలు అన్నీ పూర్వ వైభవాన్ని సంతరించుకున్నాయని పేర్కొన్నారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిరుమలాయపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో స్వామివారి విగ్రహ ప్రతిష్టాపనోత్సవం శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి చేతుల మీదుగా బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. యంత్ర ప్రతిష్ఠాపన, మూర్తి స్థాపన, ప్రాణ ప్రతిష్ఠ, ధ్వజ స్తంభ, ఆలయ గోపురం ప్రతిష్ఠ, ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాల వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి పాద స్పర్శతో తిరుమలాయ పల్లె గ్రామం పావనం అయిందని అన్నారు. నాంచారిమడూరు, సన్నూరు, పాలకుర్తి, బమ్మెర, వల్మిడి తదితర గ్రామాలలో గుడులన్నింటికీ పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని వెల్లడించారు.

## విజయ శేఖరునికి చెన్నై తెలుగు వెలుగు పురస్కారం

పిల్లకొరకు సామాజిక అంశాలతో పాటు,రాజుల కథలు ఇవి కాక పక్షులతో,పశువులతో కథను అల్లి కథనం బాగుండేటట్లు చూడాలని, కథ ముగింపు నీతిని బోధించాలని, సరళమైన భాషలో కథలు వ్రాయడం ఇష్టం పడే ఉమ్మడి విజయ శేఖర్ రెడ్డికి చెన్నైలోని తెలుగు వెలుగు సంస్థ, ఈనెల 12న, అవార్డుతో సత్కరిస్తుంది. అనుకొన్న పంధాలో రచనలు కొనసాగిస్తున్నాను. ఇందుకు నా భార్య భాగ్యలక్ష్మి సహకారం కూడా ఎంతగానో ఉందిద

పుట్టింది: ఈయన వైయస్సార్ (కడప జిల్లా) ప్రొద్దుటూరులో 26-05-1956 తల్లిదండ్రులు చెన్నకేశ్వరి, ఉమ్మడి నరసింహా రెడ్డి. చదువు బి.ఏ డిగ్రీ. చదువంతా హైదరాబాద్ లోనే జరిగింది.

వృతి: 1986 మార్చ్ 3వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభి వృద్ధి సంస్థ(ప్రభుత్వ రంగం) హైదరాబాద్ లో టైపిస్ట్‌గా చేరాను.

ప్రవృత్తి :రచనలు చేయడం. నా మొదటి కథ "కెమెరా ముందు రాధా" 1981లో " సినీ "ఓం" హెరాల్డ్ సినిమా వార పత్రికలో ప్రచురింపబడింది. ఇప్పటి వరకు 350 పిల్లల కథలు, 50 సామాజిక కథలు అన్ని వార,మాస పత్రికలలో ప్రచురించ బడ్డాయి. ఇవి కాకుండా మొత్తం రచనలు: వ్యాసాలు,కవితలు,కార్టూన్లు మరియి వివిధ ప్రక్రియలలో 800ల రచనలు కూడా అన్ని వార,మాసపత్రికలలో ప్రచురించబడ్డాయి.

2021 సంవత్సరంలో జనవరి నుండి డిసెంబర్ వరకు 101 కథలు దాదాపు అన్ని దిన, వార, మాసపత్రికలలోనూ అంతర్జాల పత్రికలలోనూ ప్రచురింపబడ్డాయి.

విజయచిత్ర సినిమా మాసపత్రికలో నావి 150 రచనలు ప్రచురింపబడితే వాటిలో వంద రచనలకు బహుమతులు రావడం ఎప్పటికీ మరువలేని విషయం. ఆకాశవాణిలో విద్యార్థి దశ నుండీ వృత్తిలో ఉన్నంత వరకు రాష్ట్ర విత్తనాభి వృద్ధి సంస్థ సాంస్కృతిక సంఘం తరపున 25 నాటికలు ప్రసారం అయ్యాయి. ఆకాశవాణి వారు ఇచ్చిన పారితోషకానికి మరింత డబ్బును సమకూర్చి సాంఘీక సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించాము.

బుద్ధిబలం (పిల్లల కథలు) 2018లో ముద్రించాను.

పురస్కారాలు :1)సాహితీ కిరణం (మాసపత్రిక) వి.బి.రాజు ఫౌండేషన్ నిర్వహించిన బాలకథామంజరి పోటీలో "మహాశిల్పి " కథకు ప్రత్యేక బహుమతి. 2)భాగ్యరెడ్డి వర్మ స్మారక రచనల పోటీలో "గొడుగు" కథకు ప్రత్యేక బహుమతి నవ తెలంగాణ దినపత్రిక వారు, వారి మూడవ



వార్సికోత్సవంలో ఇచ్చారు. 3) విశాఖ సంస్కృతి (మాసపత్రిక) ఆధ్వర్యంలో శ్రీమక్కెన రామ సుబయ్య స్మారక బాలల కథల పోటీలో "చిరుగుల చొక్కాలు" కథకు ప్రత్యేక బహుమతి పొందాను. 4) హాస్యానందం మాసపత్రిక టీవి సీరియళ్ల పై నిర్వహించిన కథల పోటీలో "టీవి సీరియళ్లు చూదము రారండి" కథకు బహుమతి వచ్చింది. 5) తెలుగు వెలుగు సంక్షేమ సంఘం, పెరంబూరు, చెన్నై వారు ఉగాది పురష్కారం-2023 నాకు బాలసాహిత్యంకు గాను ప్రకటించారు .

ప్రభుత్వ పాఠశాలలో కొన్ని కార్యక్రమాలలో పాల్గొని పిల్లలకు పిల్లల కథలు ఎలా వ్రాయాలో చెప్పడం వారికి వచ్చిన కథను చెప్పమని బహుమతిగా నా "బుద్ధిబలం" పిల్లల కథల పుస్తకంతో పాటు ఇతర రచయితల పుస్తకాలు కూడా ఇవ్వడం జరిగింది.

## అంగన్వాడి ఉద్యోగుల ధర్నా

**ధర్మపురి మార్చి 01 (ప్రజామంటలు):** తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మూడు రోజుల సమ్మెలో భాగంగా మొదటి రోజు ధర్మపురి ఐసిడిఎస్ ప్రాజెక్టు ముందు అంగన్వాడి ఉద్యోగుల ధర్నా జరిగింది. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా యూనియన్ రాష్ట్ర కోశాధికారి కే.






సునీత, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జి. జ్యోతి పాల్గొని మాట్లాడుతూ....అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం మరియు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ సౌకర్యం కల్పించాలని, పెండింగ్ టిఏడిఏలుచెల్లించాలని ఆరోగ్య లక్ష్మి, మెనూ చార్జీలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎన్హెచ్ టిఎస్ ఆన్లైన్ యాప్ ను రద్దు చేయాలని, తదితర ప్రధానమైన డిమాండ్లతో ఈ సమ్మె జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కమిటీ నాయకులు జె మాధవి, రాజ్యలక్ష్మి, జక్కుల శ్రీదేవి, శంకరమ్మ, కళావతి, భూలక్ష్మి, సుమలత, శ్రీదేవి అంగన్వాడి టీచర్లు, ఆయాలు, మినీ వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

### ఎర్రబెల్లి గ్రామంలో బీరప్ప గుడి
## నిర్మాణానికి భూమిపూజ

**గుడి నిర్మాణానికి రెండు గుంటల భూమిని**

**దానం చేసిన దస్తరి వంశీ వారి తల్లి ఉమ**

**వేలేరు మార్చి 01 (ప్రజామంటలు):** వేలేరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలో బీరప్ప గుడి నిర్మాణానికి బుధవారం గొల్ల, కురుమ కులస్తులు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గుడి నిర్మాణానికి





గ్రామస్థుడైన దస్తరి వంశీ తల్లి ఉమ రెండు గుంటల భూమిని వంశీ తండ్రి దస్తరి రవీందర్ తండ్రి పెద్ద రాజయ్య స్మారకర్థకంగా రెండు గుంటల భూమిని గుడి నిర్మాణానికి ఇవ్వడం జరిగింది. అడగగానే గుడి నిర్మాణానికి భూమిని దానం చేసిన వంశీ దంపతులను తల్లి ఉమ ను కురుమ కులస్తులు సన్మానించి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూడ కవిత రాజ్ కుమార్, ఉప సర్పంచ్ అల్లం సతీష్,గ్రామ పెద్దలు, గొల్ల, కురుమ కులస్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

### హత్య కేసులో
## జీవిత కాలం జైలు శిక్ష

**ఇబ్రహీంపట్నం మార్చ్ 01 (ప్రజామంటలు):** 2017 వ సంవత్సరంలో ఇబ్రహీంపట్నం మండలంలోని కోమటి కొండాపూర్ గ్రామంలో జరిగిన హత్యలో ఏర్దండి గ్రామానికి చెందిన అవుట్ల శివరాజ్ 24 సం. ఆరో ఏర్దండి అదే గ్రామానికి చెందిన ఏ-2 అవుట్ల అజయ్ ఏ-3 అవుట్ల రాజేష్ ఏ సునీల్ అను వ్యక్తులు ఇద్దరు కలిసి అవుట్ల శివరాజును హత్య చేయగా కేసు నమోదు చేసిన ఇబ్రహీంపట్నం పోలీసులు క్రైమ్ నం. 27/2017 యూ/%ంవఎ% 302, ఆర్/డబల్యూ 34 ఐపి సి బీ ఎస్సి నం. 150/2018 కేసులో అప్పటి మేటుపల్లి సీ ఐ %జ%.సురేందర్ గారు దర్యాప్తు చేసి ఛార్జ్ షీట్ వేసారు. సరియైన. సాక్షాధారాలు కోర్టుకు సమర్పించి కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టి గౌరవ పబ్లిక్ ప్రోసెక్యూటిర్ జే. మల్లికార్జున్ సాక్షాధారాలు గట్టిగా ఇప్పించడం వలన ఈ రోజు అనగా తేదీ 1-3- 2023 రోజున జగిత్యాల సెషన్ జడ్జి రెండవ నిందితుడైన ఏ -2 అవుట్ల రాజేష్ ఏ సునీల్ తండ్రి ఎల్లయ్య వయసు 23 సంవత్సరాలు కులం చాకలి గ్రామం ఏర్దండ్డి, అతనికి జీవితకాల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పినారు ఇట్టి కేసులో సరైన సాక్షాధారాలు కోర్టులో ప్రవేశపెట్టిన సిఎంఎస్ ఎస్ఐ ని సెషన్స్ కోర్టు కానిస్టేబుల్ ని మరియు ఇబ్రహీంపట్నం ఎస్ఐ ని ఉన్నతాధికారులు అభినందించారు.

### స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో
# మంత్రి ఎర్రబెల్లి ప్రారంభోత్సవాలు

**జనగామ మార్చి 01 (ప్రజామంటలు):** జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లింగాల ఘనపూర్ మండలం నేల పోగుల గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. అలాగే మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా గ్రామ పాఠశాలలో చేపట్టిన పనులకు మంత్రి ప్రారంభోత్సవాలు చేశారు. మొత్తం 23 లక్షల 44 వేల రూపాయలతో నేల పోగుల గ్రామ పాఠశాల ఆధునీకరణ, మౌలిక వసతులు, పెయింటింగ్స్, గ్రంథాలు వంటి అనేక సదుపాయాలకు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో జరిగిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడారు.



**మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కామెంట్స్: ...**

నాకు ఈ గ్రామం పై ప్రత్యేక ప్రేమ ఉంది. నా శిష్యులు, నా దగ్గర పని చేసే వాళ్ళు ఈ గ్రామం వాళ్ళే ఉన్నారు. అందుకే నేను ఈ గ్రామానికి కావల్సినన్ని నిధులు ఇచ్చాను. ఇంకా అడుగుతున్నారు. వాటిని పరిశీలిస్తాను. కొందరు పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారు. తుపాకీ రాముడు లాగా బండి సంజయ్, రేవంత్ రెడ్డి లు మాట్లాడుతున్నారు. పిచ్చి కుక్కల్లా మొరుగు తున్నారు. లుచ్చా మాటలు మాట్లాడుతున్నారు. సీఎం కెసీఆర్, కేటీఆర్ లను తిడుతున్నారు. బ్రోకర్ గాళ్ళ మాటలు ప్రజలు నమ్మవద్దు. వాళ్ళ మాటల వినడానికే బాగుంటాయి. కానీ, వాస్తవంలో వాళ్ళు చేసేదేమీ లేదు. వాళ్ళ మాటలు నమ్ముకుంటే, నట్టేట మునిగినట్లే. ప్రజలకు అందుతున్న వివిధ పథకాలను మంత్రి ప్రజలకు వివరించారు. ప్రజలు గతంలో జరిగిన, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిని విశ్లేషించుకోవాలి. ఇక్కడ నేలపోగుల స్కూల్ కి నిధులు ఖర్చు పెడుతున్న కేసరి లక్ష్మీనారాయణ వారి కుటుంబాన్ని అభినందిస్తున్నాను. అలాగే ప్రభుత్వం 7 వేల కోట్లతో ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరిస్తున్నది. అనేక సదుపాయాలు కల్పిస్తున్నది. ఆయన శ్రమ, ఖర్చు, ప్రభుత్వ చేస్తున్న నిధులన్నీ సత్ఫలితాలు ఇవ్వాలంటే, తల్లి తండ్రులను కోరుతున్నాను. వాళ్ళ పిల్లల్ని తప్పకుండా ప్రభుత్వ పాఠశాలకు పంపండి.ఇక నేల పోగుల గ్రామానికి 2 కోట్ల నిధులు ఇస్తాను. అవసరాన్ని బట్టి మరిన్ని నిధులు ఇస్తాను. 40 ఏళ్ళ నా రాజకీయ జీవితంలో నాకు ఇద్దరే ఇద్దరు సీఎం లు నచ్చుతారు. ఒకరు ఎన్.టి.ఆర్. ఇంకొకరు కె.సి.ఆర్. మన ముఖ్య మంత్రి కెసిఆర్ గొప్ప మనసు ఉన్న మహారాజు. ఆయన వల్ల రాష్ట్రం మొత్తం బాగుపడుతుంది.

**స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే డా.తాటికొండ రాజయ్య కామెంట్స్: ...**

ఒక్కో స్టూడెంట్ మీద నెలకు రూ.60 వేలు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది. అదీ ఆంగ్ల మీడియం లో చదువు చెబుతున్నారు. లక్ష్మీనారాయణ తన ఉదారతను చాటు కుంటు తన సొంత డబ్బులను కోటి రూపాయల ను ఖర్చు చేశారు. వారికి అభినందనలు ప్రభుత్వ పాఠశాల ల్లోనే తమ పిల్లలను చదివించాలి. పెద్ద పెద్ద చదువులు చదివిన వాళ్లు టీచర్లు గా ఇక్కడకు వస్తున్నారు. తల్లిదండ్రులు మాత్రం తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలలో చదివిస్తున్నారు. ఇది మానుకోండి... ప్రజలు మన పిల్లలను తప్పకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలి. జిల్లా కలెక్టర్ సి హెచ్. శివలింగయ్య మాట్లాడుతూ....మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా మొదటి విడత 176 స్కూల్స్ ని ఎంపిక చేసి 80 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నాం. ఇందులో ఇప్పటికే 80 స్కూల్స్ లో అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయి. నేల పోగుల గ్రామ పాఠశాలలో మంచి సదుపాయాల కల్పన జరుగుతున్నది. మంచి సుశిక్షితులైన టీచర్స్ ఉన్నారు. ఈ విద్యా లయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 5న చలో ఢిల్లీ జయప్రదం చేయండి

**జనగామ మార్చి 01 (ప్రజామంటలు):** కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక కూలీల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5వ తేదీన దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతులు కార్మికులు వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున తరలిరావాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పీజంగారెడ్డి పిలుపునిచ్చారు. జనగామ జిల్లా కేంద్రంలోని విజయ ఫంక్షన్ హాల్ లో సిఐటియు తెలంగాణ రైతు సంఘం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జిల్లా సదస్సు సిఐటియు జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సింగారపు రమేష్ తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పీ జంగారెడ్డి మాట్లాడారు. ఈ సదస్సులో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మోకు కనకా రెడ్డి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి వెంకట్రాజం సిఐటి జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ సిఐటియు జిల్లా కోశాధికారి చుంచు విజేందర్ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అన్నబోయిన రాజు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పోతుకనూరి ఉపేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాపురం మహేందర్, తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామావత్ మీట్యా నాయక్ ,సిఐటియు నాయకులు జోగు ప్రకాష్, తాండ్ర ఆనందం, కచ్చగళ్ళ వెంకటేష్, రైతు సంఘం నాయకులు ఉరుసు కుమార్, సమ్మయ్య, కరుణాకర్, వీరితోపాటు పెద్ద ఎత్తున రైతులు కార్మికులు, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.




## తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సును విజయవంతం చేయండి

**రాష్ట్ర ఉపాధ్యక్షులు పెంటం స్వామి**

**హుస్నాబాద్ మార్చి 01 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలో తెలంగాణ ఉద్యమకాల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనన్న సూచన మేరకు మార్చి 12.న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మ గౌరవ సదస్సును విజయవంతం చేయాలని వాల్ పోస్టర్ కరపత్రాలను




తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హుస్నాబాద్ నియోజకవర్గ ఆధ్వర్యంలో కార్యక్రమాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెంటం స్వామి, బాసంగారి వంశీధర్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వరయోగుల ప్రశాంత్ మరియు అనంతస్వామి, వెల్దాండి సంతోష్, రవీందర్ గౌడ్, పోలోజు సత్యనారాయణ, పోగుల రవీందర్ మహంకాళి మహాకాళి లక్ష్మీనారాయణ బీసీ సంఘ ప్రతినిధులు తెలంగాణ రాష్ట్రం కోసం 2001 నుండి 2014 పార్లమెంట్లో బిల్లు పాస్ అయ్యే వరకు ఎన్నో ఉద్యమాలు చేశామని రాష్ట్రం కోసం ఎన్నో లాఠీ దెబ్బలు తిన్నామని, ఎన్నో రోజులు జైలు జీవితాలు గడపము మని రాష్ట్రం వస్తే తమ బతుకులు మారుతాయి అని ఎన్నడు వెనక్కి పోకుండా ఉద్యమాన్ని ఊపిరిగా చేసి రాష్ట్రం కోసం కష్టపడ్డామని ఉద్యమ రథసారథి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సందర్భాలలో తెలంగాణ రాష్ట్రం వస్తే ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని చెప్పారు. కానీ నేడు రాష్ట్రంలో ఉద్యమద్రోహులకు ఉన్న విలువ ఉద్యమకారులకు లేదని, ఉద్యమకారులకు కనీసం గౌరవం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భయ్యన్నగుట్ట శిలలపై తెల్లటి మడతలు

**● డిస్కవర్ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి**

**జనగామ మార్చి 01 (ప్రజామంటలు):** "ప్రచారం చేయక పోవడం మూలంగా భయ్యన్న గుట్ట చారిత్రిక, భూభౌతిక విశేషాలు స్థానిక ప్రజలకు సైతం తెలియకుండా పోయా"యని డిస్కవర్ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి అన్నారు. జనగామ జిల్లా జాఫర్ ఘడ్ మండల కేంద్రంలోని ఒకప్పటి గిరి దుర్గముగా ఉన్న భయ్యన్నగుట్టను అధిరోహించారు. ఈ సందర్భంగా భూగర్భ శాస్త్ర పరంగా ప్రాథమిక అధ్యయనం చేసి గుట్ట విశేషాలు జనగామలో బుధవారం తెలిపారు. భయ్యన్నగుట్ట సుమారుగా 4 నుండి 2.5 బిలియన్ సంవత్సరాల మధ్య ఏర్పడిన ఆర్కియన్ కాలం నాటి పురాతన శిలలు. భయ్యన్నగుట్ట పై అనేక శిలలపై తెల్లటి గీతల అల్లికలు కనిపిస్తున్నాయి. భూగర్భ పరి భాషలో వీటిని పిగ్మాటిక్ ఫోల్డింగ్ లేదా అనాటెక్సిస్ అంటారు. పిగ్మాటిక్ మడతలు అని కూడా అంటారు. ప్రధాన శిలలలో భాగంగా ఇవి పైకి కనిపిస్తాయి. క్రమ రహితంగా ఉంటాయి. అనేక మడతలు కలిగి ఉంటాయి. వడి తిప్పిన బట్టవలే ఈ పొర కనిపిస్తుంది. ఇప్పటి వరకు తక్కువ సామర్థ్యం ఉన్న శిలల్లో వీటిని ఎక్కువగా గుర్తించబడినాయి. ఈ మడతలు ఒకే మందాన్ని కలిగి ఉండవు. భౌగోళిక వాతావరణం కారణంగాను ఒత్తిడి కారణంగాను శిలల్లో ఈ పిగ్మాటిక్ మడతలు ఏర్పడతాయి. భయ్యన్న గుట్ట ఎప్పటికప్పుడు రాక్ ఫార్మేషన్ అనగా శిలలు తయారవుతూనే ఉన్నాయి. శిలల్లో మార్పులు వస్తున్నాయి. వీటిని చూడటానికి జియాలజి విద్యార్థులు ఆసక్తి చూపిస్తారు. ఈ గుట్ట పైన పొడవైన వీన్స్ (చారలు), జినోలిత్స్, ఇతర భూగర్భ శాస్త్ర పరిధిలో ఉండే విశేషాలు అనేకం కనిపిస్తాయి. తెలంగాణలో ఇప్పటి వరకు భూగర్భ శాస్త్ర పరంగా ఏ ఒక్క గుట్టను కూడా రక్షిత





పర్యాటక ప్రాంతంగా గుర్తించలేదు. భయ్యన్న గుట్టను ద్వీపకల్ప గ్నిసిక్ కాంప్లెక్స్ గా ప్రభుత్వం ప్రకటించాలి. చారిత్రికంగా కూడా భయ్యన్న గుట్టపై ఉన్న కోటలు, ఫిరంగులు, తామర పూలతో అలరించే రెండు చెరువులు, ప్రకృతి రమణీయతతో పర్యాటకులను ఆకర్షిస్తుంది.

**తరిగొప్పుల మండలంలోని అకరాజు పల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన చింతల మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి, వారికి బియ్యం, వంట సామాగ్రి అందించిన రెయిన్బో యూత్ అసోసియేషన్. పాల్గొన్న ఉపాధ్యక్షుడు భోగం అనుప్, తరుణ్, రాజేందర్, అకిల్**



## నరసింహుని సన్నిధిలో జిల్లా కలెక్టర్

**ధర్మపురి మార్చి 01(ప్రజా మంటలు):** ధర్మపురి క్షేత్రం లోని శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానాన్ని జగిత్యాల నూతన కలెక్టర్ యాస్మిన్ భాషా బుధవారం



సందర్శించారు. దేవస్థానానికి ప్రప్రథమంగా విచ్చేసిన కలెక్టర్ యాస్మిన్ భాషా కు ఈఓ శ్రీనివాస్ పునరుద్దరణ కమిటీ చైర్మన్ రామయ్య, సభ్యులు, అర్చకులు సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికారు. ప్రధానాలయం యోగానంద నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దేవస్తానం పక్షాన ముఖ్య అర్చకులు శ్రీనివాసా చార్య, స్వామి, అమ్మవారి శేష వస్త్ర సమర్పించి శాలువాతో సన్మానించారు. అడిషనల్ కలెక్టర్ మకరంద్, ఆర్డీవో వినోద్ కుమార్, ఏ.సీ. చంద్రశేఖర్, అధికారులు వెంట ఉన్నారు.

## సైనిక్ స్కూల్‌లో సీటు సాధించిన కేరళ హైస్కూల్ విద్యార్థిని

**కోరుట్ల మార్చి 01 (ప్రజామంటలు):** స్థానిక కేరళ హైస్కూల్ లో 5వ తరగతి చదువుతున్న కుమారి ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్ ఎగ్జామినేషన్-2023 ఫలితాలలో ఆల్ ఇండియా 48859 వ ర్యాంకు సాధించి సైనికి స్కూల్లో సీటు సంపాదించింది. విద్యార్థుల జ్ఞానాభివృద్ధియే లక్ష్యంగా చేసుకుని, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే, జీవిత గమ్యానికి మార్గం సుగమం. చేయడం మా బాధ్యతగా భావిస్తామని, ప్రతీ విద్యార్థి ఏకాగ్రతతో చదివి, సైనిక్ స్కూల్ లో సీటు సాధించాలని ఆశిస్తూ, కన్యాకుమారిని కరస్పాండెంట్ ఎం.ఏ. బారి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సెలెనె బారీ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## మెట్ పల్లి నూతన కమిషనర్‌గా జగదీశ్వర్ రావు

**మెట్ పల్లి మార్చి 01 (ప్రజామంటలు):** మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో ఆర్మూర్ నుండి బదిలీపై వచ్చిన కమిషనర్ జగదీశ్వర్ రావు మెట్ పల్లి నూతన



కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ బోయిన్పల్లి చంద్రశేఖర రావు,డి ఈ రాజ్ కుమార్ మున్సిపల్ సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, డి. రాజ్ కుమార్ మేనేజర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరుల దినోత్సవం

**భీమదేవరపల్లి మార్చి 01 (ప్రజామంటలు):** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగిన పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ అన్నారు. మాదిగ అమరవీరుల దినోత్సవం



సందర్భంగా ములుకనూర్ అంబేద్కర్ కూడలి వద్ద మాదిగ అమర వీరులకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ%ా%. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన నిర్లక్ష్యం వల్ల వర్గీకరణ పోరులో సురేందర్ మాదిగ, దామోదర్ మాదిగ, మహేష్ మాదిగ, భారతి మాదిగ లాంటి ఎందరో ఉద్యమ వీరులను కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా మౌనం వీడి మాదిగలపై చిత్తశుద్ధి ఉంటే మాదిగల చిరకాల కోరిక అయిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును రాబోయే పార్లమెంటులో బిల్లు పెట్టి ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి నాయకులు రేణికుంట్ల బిక్షపతి, తాళ్లపల్లి జార్జి, ఎమ్మార్పీ సీనియర్ నాయకులు ఐలపాక స్వామి, పార్నందుల మహేందర్, రాజయ్య, రవి, సునీల్, మేకల రవీందర్, అంబాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ బిర్యానికి ప్రపంచంలోనే గుర్తింపు

### డిప్యూటి స్పీకర్ పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్ మార్చి 01 (ప్రజామంటలు):** హైదరాబాద్ బిర్యాని అంటే ప్రపంచంలోనే చాలా ఫేమస్ అని, సిటీలో లభ్యమయ్యే చక్కటి బిర్యాని మరెక్కడా దొరకదని డిప్యూటి స్పీకర్ తీగుళ్ళ పద్మారావుగౌడ్ అన్నారు. పద్మారావునగర్ లో కొత్తగా ఏర్పాటు చేసిన గరం బకెట్ బిర్యాని ఔట్ లెట్ ను డిప్యూటి స్పీకర్ ప్రారంభించారు. ఖాతాదారుల అవసరాలకు అనుగుణంగా సేవలు అందించే సంస్థలకు మంచి గుర్తింపు లభిస్తుందని, ఫుడ్డు నాణ్యతలో రాజీ పడకుండా




సరసమైన ధరలకు బిర్యాని అందించాలని ఆయన బిర్యాని ఔట్ లెట్ నిర్వాహకులు జి. దిలీప్ కుమార్, జి.వివేక్ లకు విజ్ఞప్తి చేశారు. బిర్యాని సంస్థను నెలకొల్పిన బౌద్ధనగర్ కు చెందిన బీఆర్ఎస్ నేత గంగాపురం ఆంజనేయులు గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కంది శైలజ, సామల హేమ, బీఆర్ఎస్ నేతలు ఏం.ఎన్. శ్రీనివాస్, గుర్రం పవన్ కుమార్ గౌడ్, కంది నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 15 రోజుల పాటు నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లు సక్సెస్

● **రాష్ట్ర బీజేపీ యువమోర్చా నేత మర్రి పురూరవరెడ్డి**

**సికింద్రాబాద్ మార్చి 01 (ప్రజామంటలు):** సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కార్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలను ఓ వైపు ఎండగడుతునే నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశంలో చేపడుతున్న అనేక సంక్షేమ, అభివృద్ధి పనుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఉద్దేశించిన ప్రజాగోస%--%బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్ లు 15 రోజుల పాటు విజయవంతంగా నిర్వహించామని బీజేపీ యువ మోర్చా రాష్ట్ర నేత మర్రి పురూరవరెడ్డి అన్నారు. కార్నర్ మీటింగ్ ల చివరి సమావేశాన్ని బన్సీలాల్ పేట డివిజన్ న్యూ భోలక్ పూర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మర్రి పురూరవరెడ్డి మాట్లాడుతూ...సనత్ నగర్ సెగ్మెంట్ కు ప్రాతినిధ్యం వహిస్తున్న స్థానిక ఎమ్మెల్యే, మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ప్రజా సమస్యలను గాలికొదిలేశారని, ప్రతిరోజు సాయంత్రం నుంచి రాత్రి వరకు ప్రజలకు అందుబాటులో ఉండకుండా, అజ్ఞాతంలోకి వెళ్తున్నారని విమర్శించారు. అసలు ప్రతి రోజు సాయంత్రం మంత్రి ఎటు వెళ్ళుతున్నారో ప్రజలకు చెప్పాలని మర్రి పురూరవరెడ్డి డిమాండ్ చేశారు. నరేంద్రమోడీ ఆధ్వర్యంలోనే కేంద్ర సర్కార్ అభివృద్ధి, సంక్షేమంలో దూసుకువెళుంటే, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వృథా ఖర్చును చేస్తూ...5 లక్షల కోట్ల అప్పును తెచ్చి, ప్రజల నెత్తిమీద మోయలేని భారం మోపిందన్నారు. బీజేపీ ఎంతో క్రమశిక్షణ కలిగిన పార్టీ అని, తెలంగాణలో రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించబోతుందన్నారు. ప్రజలు ఇప్పటికే తమ ఓటు ఎటు వెయాలో డిసైడ్ అయిపోయారన్నారు. దివంగత సీఎం, గవర్నర్ మర్రి చెన్నారెడ్డి మృతిచెందిన సమయంలో అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న దివంగత ప్రధాని వాజ్పేయి, ఆయనకు నివాళులు అర్పించడానికి హైదరాబాద్ కు వచ్చారన్నారు. కేసీఆర్ కు ప్రతిపక్ష పార్టీలన్నా, నేతలన్న గౌరవం లేదనన్నారు. రాష్ట్రంలో పరిపాలన గాలికొదిలేసి, ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారన్నారు. సచివాలయానికి రాని ముఖ్యమంత్రికి కొత్త సెక్రటేరియట్ ఎందుకు




అని మర్రి పురూరవరెడ్డి ప్రశ్నించారు. కార్యక్రమంలో సీనియర్ నేత శీలం శివలింగం, జిల్లా నాయకులు వై.శ్రీనివాస్, సురేశ్, దిలారి లక్ష్మీ, గుంటి సత్యనారాయణ, సదానంద్, హరినాథ్ నాయీ, రాజు, కిరిటా, సందీప్ ఆనంద్, పార్శి పరమేశ్, విజయ్ కుమార్, స్పందన, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె ప్రారంభం

- ◆ అంగన్వాడి టీచర్లు, ఆయాలను పర్మినెంట్ చేయాలి
- ◆ ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచాలి
- ◆ సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్

**భీమదేవరపల్లి మార్చి 01 (ప్రజామంటలు):** తెలంగాణ అంగన్ వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన మూడు రోజుల సమ్మె మొదటిరోజు భీమదేవరపల్లి ప్రాజెక్టు పరిధిలోని భీమదేవరపల్లి హసన్ పర్తి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాలకు చెందిన అంగన్ వాడి టీచర్లు హెల్పర్లు సెంటర్ల బంద్ చేసి సమ్మెలో పాల్గొన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మొదటి రోజు ప్రాజెక్టు కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ప్రాజెక్టు అధ్యక్షురాలు కర్ర్బుజా జమున అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిలుగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, తెలంగాణ అంగన్ వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పద్మ పాల్గొని మాట్లాడినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచాలని, నష్టం కలిగించే నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రద్దు చేయాలని అన్నారు. అంగన్ వాడి ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని వేతనంతో కూడిన మెడికల్ సెలవులు అమలు చేయాలని ఈ సందర్భంగా రాగుల రమేష్ డిమాండ్ చేశారు. మూడు రోజుల సమ్మెలో భాగంగా మార్చి 2,3 తేదీలలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు వంటా-వార్పు కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పుల్లా అశోక్, అంగన్ వాడి యూనియన్ నాయకులు జమున, రమాదేవి, జనగాని స్వరూప, మేకల భాగ్యలక్ష్మి, కాసుల




మనోహర, నాంపల్లి శోభారాణి, కిరీట, శోభారాణి, మెరుగు విమల, స్వరూప, ఎర్ర పద్మ, ఉమాంజలి, అరుణ, అన్నపూర్ణ, నిర్మల, ముంజలక్ష్మి, పాలడుగు ఉమాదేవి, జంగేటి శోభారాణి లతోపాటు టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

## తప్పుల తడకగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్ళ అర్హుల జాబితా

- ◆ జాబితాపై కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన
- ◆ 35వ వార్డు కౌన్సిలర్ హనుమాండ్ల జయశ్రీ

**జగిత్యాల మార్చి 01 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణానికి సంబంధించి డబుల్ బెడ్రూంలకు సంబంధించి వార్డు సభలు వార్డు వారీగా పెట్టి అర్హుల జాబితా, అనర్హుల జాబితాలను ప్రకటించడం జరిగింది. అనర్హుల జాబితాలను పరిశీలిస్తే కొంత మంది లబ్ధిదారులు భర్త బతికి ఉండగానే ఒంటరి మహిళ గా అనర్హత (ఇన్ ఎలిజెబుల్) చేసారు. మరికొంత మందికి సంబందించి ఎటువంటి సొంత ఇల్లు లేకున్నా సొంత ఇల్లుగా చూపుతూ అనర్హులు అని చెప్పటం జరిగింది. మరికొంత మందికి డబుల్ అప్లికేషన్ అని చూపి ఏ ఒక్క దగ్గర కూడ ఎలిజీబుల్ చేయకుండా డైరెక్ట్ కొన్ని ఎంక్వైరీ చేసి కూడ అనర్హులు గా చూపారు. మరికొంత మందికి సంబందించి ఎటువంటి రిమార్కులు చూపకుండానే అనర్హులుగా ప్రకటించడం జరిగింది. ఈ రకంగా ఇష్టం వచ్చిన రీతిలో అసలు లబ్ధిదారులను కూడ అనర్హులుగా చూపుతూ ప్రజలకు ఇబ్బందులకు గురి చేయడము చాల భాదకరము. కొంత మంది పూర్తిగా గరీబులు పని చేసుకుంటేనే తినేవారు పని లేకుంటే తిండి దొరకని వాళ్ళను కూడ అనర్హులుగా చూపడం జరిగింది. అలాగే ముఖ్య విషయాలను వినతి పత్రంలో పొందుపరచడం జరిగింది.



**అందులో ముఖ్యంగా :**

**ఒంటరి మహిళలకు సంబందించి:-** ప్రతి ఒక్క ఒంటరి మహిళను కూడా అనర్హులు గా ప్రకటించడం జరిగింది. అర్హులైన లబ్దిదారులకు కులధ్రువీకరణ మరియు ఆదాయధృవీకరణ పత్రాలు కావాలని అంటున్న సందర్భంలో ప్రతి ఇంటికి కూడ దరఖాస్తులో పొందుపర్చిన ఆధార్, రేషన్ కార్డు లతో అధికారులు ఎంక్వైరీ చేసారు. అంటే వీళ్ళందరు బిపిఎల్ కుటుంబానికి సంబంధించిన వారే కదా! మళ్ళీ ఆదాయ దృవీకరణ పత్రం ఎందుకు షరతుగా అడగడం? ఇప్పుడు 3,550 మందికి కులం, ఆదాయ సర్టిఫికేట్ లు పొందడానికి ప్రజలందరు మీ సేవ మరియు ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ తిరుగుతూ ప్రజలు ఇబ్బందులు మరియు డబ్బు వృదా చేసుకోవాల్సిన పరిస్థితి. ఇప్పుడు ధ్రువీకరణ పత్రం షరతు వల్ల నష్టపోయే అవకాశం ఉంది. బ్యాంకుకు సంబంధించి పాస్ బుక్ జిరాక్స్ కూడ అడుగుతున్నారు. ఇక్కడ మనము ఎటువంటి చెల్లింపులు చేసేది లేదు. కేవలం మనము డబుల్ బెడ్రూం ఇంటిని మాత్రమే ఇవ్వడం జరుగుతుంది. బ్యాంకు అక్కౌంటు నేషనల్ బ్యాంకుకు సంబంధించి కావాలని తెల్పగానే ప్రజలందరు బ్యాంకు అకౌంట్ కొరకు బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి, '0' అకౌంట్ తో ఎవరు, ఏ బ్యాంకు వారు ఇవ్వరు. ప్రజల నెత్తిన బారమెత్తడం. ఇలా ప్రధానంగా పైన పేర్కొన్న అనవసరపు నిబందనలు తొలగించి, క్షేత్ర స్థాయిలో సమీక్షించి లబ్ధిదారులకు నిజమైన లబ్ధిని చేకూర్చాలని మనవి చేశారు.

## గోరి వద్ద మహనీయుల విగ్రహాలు పెట్టాలనుకోవడం సిగ్గుచేటు

**ఎల్కతుర్తి మార్చ్ 01 (ప్రజామంటలు):** బావుపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్ మరియు ఎంపిటిసి ఉద్దేశ్య పూర్వకంగా భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి గారి విగ్రహ నిర్మాణం గోరి వద్ద చేయాలనీ ప్రయత్నం చేస్తున్నారు, ఆర్ %ఆ% బి రోడ్డు ప్రక్కన గోరి ఇల్లు మధ్యలో విగ్రహం నిర్మిస్తే ఎలా అని, అలా చేయడం అవమానకరంగా ఉంది అని అదేవిదంగా గ్రామ నూతన గ్రామపంచాయతీ వద్ద లేక వాటర్ ప్లాంట్ వద్ద విశాలమైన ప్రదేశంలో ప్రస్థాపన చేయాలనీ జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది, కలెక్టర్ సానుకూలంగా స్పందించి తక్షణమే స్థల మార్పు జరిగే విదంగా చర్యలు తీసుకుంటాం అని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘము జిల్లా అధ్యక్షులు అంబాల ఆనంద్, ఎల్కతుర్తి మండల అధ్యక్షులు అంబాల ఆర్యరాజ్, చందు, భావుపేట గ్రామ యువత బత్తిని ప్రదీప్ గౌడ్, దాట్ల మానించేందు, గంగరాబోయిన



ప్రవీణ్ ముదిరాజ్, బదనాపురం సంపత్ ఏకలవ్యా, దాట్ల సందీప్, ఎలాబోయిన అరవింద్, కీర్తి రంజిత్ కుమార్, పాల్గొన్నారు.

## సూరారంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గ్రామ శాఖ మహాసభ

**ఎల్కతుర్తి మార్చ్ 01 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్ మండల కార్యదర్శి ఊటుకూరి రాములు జిల్లా సమితి సభ్యులు కామెర వెంకటరమణ హాజరైనారు మహాసభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.... కేంద్రంలో బిజెపి పేద ప్రజలపై భారంపడే విధంగా పనులు వేస్తుందని నిత్యవసర ధరలు విపరీతంగా పెంచడం జరుగుతుందని అన్నారు పెట్రోల్ డీజిల్ ధరలపై జీఎస్టీ లో చేర్చాలని చాలని వ్యవసాయ రంగానికి నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని సర్చార్జిల పేరుతో పేద ప్రజలపై ఎక్కువ భారం వేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో పునరాలచన చేయాలని వారు అన్నారు నిరుపేద అందరికీ వారు వేసుకున్న గుడిసెల కాడ రాష్ట్ర ప్రభుత్వమే ఇల్లు కట్టించాలని అన్నారు అనంతరం నూతన గ్రామ శాఖ ఏర్పాటు చేయడం జరిగింది సూరారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా మర్రిపల్లి తిరుమల సహాయ కార్యదర్శిగా మారుపాక సంపత్ మరో 9 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.




## పేదలకు అందుబాటులో వైద్యం

### బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజ

సికింద్రాబాద్ మార్చి 01 (ప్రజామంటలు): నేడు పేద, మధ్య తరగతి ప్రజలకు సైతం చక్కటి వైద్యం అందుబాటులోకి వచ్చిందని సికింద్రాబాద్



సెగ్మెంట్ పరిధిలోని బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజ పేర్కొన్నారు. బుధవారం బౌద్దనగర్ లోని గంగపుత్ర సొసైటీ లేన్ లో కొత్తగా ఏర్పాటు చేసిన ఆద్య ఫార్మసీ, క్లినిక్ ను ఆమె ప్రారంభించారు. నిర్వాహకులు ఎండీ శరత్ కుమార్ ను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘ సీనియర్ నాయకులు పుల్లయ్య, హరినాథ్, నారాయణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా భావంతో జీవించండి

### డాక్టర్ కె. ఎం. జాన్

**ప్రెస్టన్ జూనియర్ కళాశాలలో సీనియర్ లకు వీడ్కోలు**

**జనగామ మార్చి 01 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ జూనియర్ కళాశాల సీనియర్ విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కె. యం జాన్, జయమణి హాజరైనారు. విద్యార్థులను ఉద్దేశించి కె. యం. జాన్ మాట్లాడుతూ....ఈ కళాశాలలో ఉచిత విద్యను అభ్యసించిన మీరు జీవితంలో క్రమశిక్షణతో విజయాలను సాధించి సేవా









భావాన్ని కలిగి ఇతరులకు సహాయ పడాలని పిలుపునిచ్చారు. జయమణి జాన్ మాట్లాడుతూ శ్రమను దైవంగా భావించి ఇష్టపడి చదివి కళాశాలకు మీ తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. కళాశాలకు సహకరిస్తున్న పాల్ విగ్ క్యారోలిన్ విగ్ కు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎజ్రా శాస్త్రి, ఉపన్యాసక బృందం సుభాష్, పెట్లోజు సోమేశ్వరచారి, వెంకటరత్నం, నిరుపమా రాణి, బాలరాజు, ప్రశాంత్, మహేశ్వరి, వంశీ కృష్ణ, స్వామి, సంతోష్, కుమార్, ఇస్మాయిల్, దయా నిలయం సిబ్బంది మంజుల, రాజు, శాంతి,మార్టిన్ తదితరులు పాల్గొన్నారు.



బిజెపి నాయకులు కొత్తపల్లి దయాసాగర్ పుట్టినరోజు సందర్భంగా జనగామ మండలం శామీర్ పేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు పంపిణీలో పాల్గొన్న జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు, ప్రతినిధులు కోయ్యడ రవి, మేకల ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, సమ్మయ్య, సల్ల మహేష్, మద్దెల కార్తీక్, బింగి నరసింహులు, లాకన్ సింగ్.

# నార్సింగి శ్రీ చైతన్య కళాశాలలో సాత్విక్ బలన్మరణం

**నిరసనగా జనగామ జిల్లాలో కళాశాలలు బంద్**



**జనగామ మార్చి 01 (ప్రజామంటలు):** నార్సింగి శ్రీ చైతన్య కళాశాలలో సాత్విక్ బలన్మరణంకి నిరసనగా జనగామ జిల్లాలో కళాశాలలు బంద్ నిర్వహిస్తున్నట్లు ఎన్ఎస్‌యూఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ పిలుపు మేరకు గురువారం శ్రీ చైతన్య , నారాయణ విద్యా సంస్థల బంద్ కు పిలుపివ్వడం జరిగిందని అన్నారు. హైద్రాబాద్ లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో అక్కడ ఉన్న ఉపాధ్యాయులు సాత్విక్ అనే అబ్బాయిని రక్తం కారెలా కొట్టడం, చదవాలి అని ఎక్కువ ప్రెషర్ చేయడం వలన తట్టుకోలేక క్లాస్ రూంలోనే ఉరి వేసుకొని మరణించారని అన్నారు. ఈ చర్యలకు నిరసనగా జనగామ జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ విద్యా సంస్థల బంద్ చేస్తున్నామని అభిగౌడ్ తెలిపారు.

# బీజేపీ అసమర్థ పాలనకు ప్రతి భారతీయుడు బాధితుడే

**కాంగ్రెస్ నాయకులు**

**కోరుట్ల మార్చ్ 01 (ప్రజామంటలు):** బీజేపీ ప్రభుత్వం రోజురోజుకు అదుపు తప్పిన పాలనకు నిదర్శనంగా నడుస్తుందని, వస్తు సేవల మీద ఇబ్బడి ముబ్బడిగా పన్నులు వేసుకుంటూ ధరలను పెంచుతూ పేద సామాన్య మధ్య తరగతి ప్రజలకు శాపంలా మారిందని మెట్ పల్లి మండలం కాంగ్రెస్



ఉపాధ్యక్షులు ఇల్లెందుల రాజు ఎద్దేవా చేసారు. వంట గ్యాస్ ధరలు 14.2 కేజీల డొమెస్టిక్ %ట్రా+% సిలిండర్ ధర పై రూ. 50, మరియు కమర్షియల్ %ట్రా+% సిలిండర్ పై రూ.350 రూ పెంచడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, 2014 లో 400/- రూ లోపు ఉన్న ధర నేడు ఆకాశాన్ని తాకుతున్నాయని, సామాన్యుల పై భారాన్ని మోపుతున్న మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక ప్రభుత్వమని విమర్శించారు. ప్రజా సంక్షేమం మీద ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న యుద్ధ ప్రాతిపదికన వంట గ్యాస్ సిలిండర్ల ధరలను తగ్గించాలని ప్రభుత్వాన్ని కాంగ్రెస్ నాయకుడు ఇల్లెందుల రాజు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విజయ్, పూసాల మహిపాల్, రాజారపు రాజేందర్, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భారీగా పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

**లేదంటే మోడీ రాజీనామా చేయాలి**

**మాజీ ఎమ్మెల్యే సి.హెచ్. రాజారెడ్డి**

**జనగామ మార్చి 01 (ప్రజామంటలు):** భారీగా పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి లేదంటే మోడీ రాజీనామా చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, జనగామ మాజీ ఎమ్మెల్యే సి. హెచ్. రాజారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం జనగామ రాజారెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు.కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ప్రజలపై భారీగా భారాన్ని మోపుతూ గ్యాస్ సిలిండర్ పై రూ. 50 పెంచడం దారుణమని, ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్ననన్నారు. దేశ సంపదను దోసి మోసం చేసిన ఆధాని గురించి ఇంత వరకు ప్రధాని నోరు విప్పకుండా, ఏ చర్యలు తీసుకోక పోవడం మౌనంగా ఉండటం వెనుక ఉన్న రహస్యం



బయటపెట్టాన్ని పూర్తి ఆక్షేపణ చెబుతూ ప్రధాని జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆధాని ని ఏమి చేయలేక పేదలపై పెనుభారాన్ని మోపిన గ్యాస్ సిలిండర్ ధరలు తక్షణమే తగ్గించాలని అన్నారు. ప్రజలు గురువారం అన్ని చోట్లా నిరసన తెలపాలని రాజారెడ్డి కోరారు.

# డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపు చేపట్టాలి

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్ డిమాండ్**

**సర్వే అధికారులు, మున్సిపల్ పాలకవర్గం అర్హులకే అన్యాయం చేశారు**

**అర్హులకే డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలి**

**హుస్నాబాద్ మార్చి 01 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇస్తున్నా డబుల్ బెడ్ రూం ఇండ్లును సర్వే చేసిన ఆధికారులు అర్హులకు ఇవ్వకుండా అనర్హులకు ఇండ్లను కేటాయించారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ 13వ వార్డులో జరిగిన సమావేశంలో డిమాండ్ చేశారు.



మున్సిపల్ పాలకవర్గం పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. తక్షణమే రీ సర్వే చేసి అర్హులకే ఇండ్లును కేటాయించాలని గడిపె మల్లేశ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎండి కుధురధ్, గూడూరి రమాదేవి, ఎండి రసీదబేగం, కొడిమ్యాల కళ్యాణి, దొంతరవేని రాజవ్వ, మాడిశెట్టి రవళి, ఎండి సబీనబేగం, ఎండి ఇలియాస్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచుతూ సామాన్య ప్రజలపై అధిక భారం మోపుతుంది

◆ **ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు**

**కోరుట్ల మార్చి 01 (ప్రజామంటలు):** కేంద్ర ప్రభుత్వం అధిక ధరలు పెంచుతూ సామాన్య ప్రజలపై అధిక భారం మోపుతుందని కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు అన్నారు. బుధవారము కొరుట్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ ధర పై 55 రూపాయలు పెంచడం ప్రజల నడ్డి విరవడమేనన్నారు. కేంద్ర ప్రభుత్వం వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో ఈనెల 3,న జిల్లా వ్యాప్తంగా అన్ని మండల, నియోజకవర్గ కేంద్రాల్లో పార్టీ నిరసన కార్యక్రమం చేపడుతున్నమని తెలిపారు. మార్చి 8, న మహిళా దినోత్సవం పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా మహిళలను ఇబ్బంది పెట్టే విధంగా సిలిండర్ ధర పెంచడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వమంటేనే అంబానీ ఆదానీలకు, కార్పోరేట్ లకు కొమ్ముకాసే ప్రభుత్వమని విమర్శించారు. రాష్ట్రంలో వివిధ సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్ రాబోయే ఎన్నికల్లో ప్రధాని కావడం ఖాయమన్నారు. 2014 లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు 400, రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ నేడు సుమారు 1200,రూపాయలకు చేరిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అడ్డగోలుగా పెంచుతున్న సిలిండర్ ధరల వలన పేద మధ్యతరగతి ప్రజల మీద తీవ్ర భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అచ్చేదిన్ తెస్తామని గద్దెనెక్కిన భాజాపా ప్రభుత్వం అడ్డగోలుగా ధరలు పెంచి ప్రజలు తినడానికి కూడా భయపడే సచ్చేదిన్ తెచ్చిందన్నారు. ధరలపై దేశవ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా పేద, మధ్య తరగతి మహిళల్లో తీవ్ర అసహనం, ఆవేశాలు వ్యక్తమవుతున్నాయన్నారు. 400 రూపాయల సిలిండర్ ధరను 1200 కు చేర్చిన అంబాని, ఆదానీల కేంద్ర ప్రభుత్వాన్ని త్వరలోనే కేసీఆర్ అధ్వర్యంలో గద్దె దించుతాంమని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా కేసీఆర్ తెలంగాణ



మోడల్ సంక్షేమ ప్రభుత్వాన్ని 2024,లో కేంద్రంలో ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మార్చి 3,న సిలిండర్ ధర పెరుగుదలను నిరసిస్తూ భారాస శ్రేణులు భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

# కనీవినీ ఎరగని రీతిలో ధర్మపురి బ్రహ్మోత్సవాలు

◆ **జగిత్యాల కలెక్టర్ యాస్మిన్ భాషా**

**(రామ కిష్టయ్య సంగన భట్ల)**

**ధర్మపురి మార్చ్ 01 (ప్రజామంటలు):** ఏటా సాంప్రదాయ రీతిలో 13 రోజుల పాటు నిర్వహించే ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను ఈ ఏడు కనీ వినీ ఎరగని రీతిలో ఘనంగా ఏర్పాట్లతో నిర్వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా సూచించారు. ధర్మపురి లో పాత టిటిడి లో బుధ వారం నాడు శాఖాధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలలో ఏ శాఖకు కేటాయించిన విధులను ఆ శాఖ వారు తూచా ' తప్పకుండా నిర్వహించాలని అలసత్వం వహించకుండా అందరూ కలిసికట్టుగా పని చేస్తే వివిధ జిల్లాల నుండి వచ్చే భక్తులు మనము చేసిన సౌకర్యాలపై హర్షం వ్యక్తం చేసి అందరూ బాగా పని చేశారని కొనియాడే విధముగా విధులు నిర్వహించాలని అన్నారు. మొదటిసారిగా, 122 ఏళ్ళ తర్వాత ఈ సీజన్ లో గరిష్ఠ ఉష్ణోగ్రత ఉండనుందని, ఈ విషయంపై దృష్టి నిలిపి ఏర్పాట్లు చేయాలన్నారు. సౌకర్యాల మెరుగుదల, ఏర్పాట్లలో లోపాలు లేకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. కంట్రోల్ రూం, పబ్లిక్ ఎనౌన్స్ మెంట్ సిస్టం కేంద్రంగా సమస్యలు ఎప్పటి కప్పుడు పరిష్కారం చేయాలన్నారు. కళ్యాణ వీక్షణం కోసం దేవస్థానం బయట ఎల్ ఈ డీ స్క్రీన్లు ఐదు ఏర్పాటు చేయాలన్నారు. సానిటేషన్, త్రాగునీరు, గోదావరిలో ప్రమాద నివారణ పై శ్రద్ధ తీసుకోవాలని నొక్కి చెప్పారు గోదారిలో స్నానాలకు వెళ్లే దగ్గర లోతట్టు ప్రాంతాలలో గజ ఈతగాళ్లను



ఏర్పాటు చేయాలని వారికి డ్రెస్ కోడ్ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మకరంద్, ఎస్పీ భాస్కర్, ఆర్డిఓ వినోద్ కుమార్, ఈఓ శ్రీనివాస్, పునరుద్దరణ కమిటీ చైర్మన్ రామయ్య, వేదిక పై ఆసీనులు కాగా, పునరుద్దరణ కమిటీ సభ్యులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహిళా జర్నలిస్ట్ ప్రధాన పాత్రగా


# “నేనెక్కడున్నా” సినిమా

పిల్లకొరకు సామాజిక అంశాలతో పాటు,రాజుల కథలు ఇవి కాక పక్షులతో,పశువులతో కథను అల్లి కథనం బాగుండేటట్లు చూడాలని, కథ ముగింపు నీతిని బోధించాలని, సరళమైన భాషలో కథలు వ్రాయడం ఇష్టం పడే ఉమ్మడి విజయ శేఖర్



రెడ్డికి చెన్నై లోని తెలుగు వెలుగు సంస్థ, ఈనెల 12న, అవార్డుతో సత్కరిస్తుంది. ఆనుకొన్న పంథాలో రచనలు కొనసాగిస్తున్నాను. ఇందుకు నా భార్య భాగ్యలక్షి సహకారం కూడా ఎంతగానో ఉందిపుట్టింది. ఈయన వైయస్సార్ (కడప జిల్లా) ప్రొద్దుటూరులో 26-05-1956 తల్లిదండ్రులు చెన్నకేశ్వరి, ఉమ్మడి నరసింహా రెడ్డి. చదువు బి.ఏ డిగ్రీ. చదువంతా హైదరాబాద్ లోనే జరిగింది. వృతి: 1986 మార్చ్ 3వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభి వృద్ది సంస్థ(ప్రభుత్వ రంగం) హైదరాబాద్ లో టైపిస్ట్‌గా చేరాను. ప్రవృత్తి :రచనలు చేయడం. నా మొదటి కథ “కెమెరా ముందు రాధా” 1981లో ” సినీ “ఓం” హెరాల్డ్ సినిమా వార పత్రికలో ప్రచురింపబడింది. ఇప్పటి వరకు 350 పిల్లల కథలు, 50 సామాజిక కథలు అన్ని వార,మాస పత్రికలలో ప్రచురించబడ్డాయి. ఇవి కాకుండా మొత్తం రచనలు: వ్యాసాలు,కవితలు,కార్టూన్లు మరియి వివిధ ప్రక్రియలలో 800ల రచనలు కూడా అన్ని వార,మాసపత్రికలలో ప్రచురించబడ్డాయి. 2021 సంవత్సరంలో జనవరి నుండి డిసెంబర్ వరకు 101 కథలు దాదాపు అన్ని దిన, వార, మాసపత్రికలలోనూ అంతర్జాల పత్రికలలోనూ ప్రచురింపబడ్డాయి. విజయచిత్ర సినిమా మాసపత్రికలో నావి 150 రచనలు ప్రచురింపబడితే వాటిలో వంద రచనలకు బహుమతులు రావడం ఎప్పటికీ మరువలేని విషయం. ఆకాశవాణిలో విద్యార్థి దశ నుండీ వృత్తిలో ఉన్నంత వరకు రాష్ట్ర విత్తనాభి వృద్ది సంస్థ సాంస్కృతిక సంఘం తరపున 25 నాటికలు ప్రసారం అయ్యాయి. ఆకాశవాణి వారు ఇచ్చిన పారితోషకానికి మరింత డబ్బును సమకూర్చి సాంఘీక సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించాము. బుద్ధిబలం (పిల్లల కథలు) 2018లో ముద్రించాను.

**పురస్కారాలు** :1)సాహితీ కిరణం (మాసపత్రిక) వి.బి.రాజు




ఫౌండేషన్ నిర్వహించిన బాలకథామంజరి పోటీలో “మహాశిల్పి ” కథకు ప్రత్యేక బహుమతి.2)భాగ్యరెడ్డి వర్మ స్మారక రచనల పోటీలో “గొడుగు” కథకు ప్రత్యేక బహుమతి నవ తెలంగాణ దినపత్రిక వారు, వారి మూడవ వార్షికోత్సవంలో ఇచ్చారు.3) విశాఖ సంస్కృతి (మాసపత్రిక) ఆధ్వర్యంలో శ్రీమక్కెన రామ సుబయ్య స్మారక బాలల కథల పోటీలో “చిరుగుల చొక్కాలు” కథకు ప్రత్యేక బహుమతి పొందాను.4) హాస్యానందం మాసపత్రిక టీవి సీరియళ్ల పై నిర్వహించిన కథల పోటీలో “టీవి సీరియళ్లు చూదము రారండి” కథకు బహుమతి వచ్చింది.5) తెలుగు వెలుగు సంక్షేమ సంఘం, పెరంబూరు, చెన్నై వారు ఉగాది పురస్కారం-2023 నాకు బాలసాహిత్యంకు గాను ప్రకటించారు .ప్రభుత్వ పాఠశాలలో కొన్ని కార్యక్రమాలలో పాల్గొని పిల్లలకు పిల్లల కథలు ఎలా వ్రాయాలో చెప్పడం వారికి వచ్చిన కథను చెప్పమని బహుమతిగా నా “బుద్ధిబలం” పిల్లల కథల పుస్తకంతో పాటు ఇతర రచయితల పుస్తకాలు కూడా ఇవ్వడం జరిగింది.

# ఎండుతున్న వరి పంట దిక్కుతోచని స్థితిలో రైతాంగం

**సిపియం మండల కార్యదర్శి సాదం రమేష్**

**చిల్పూర్ మార్చి 01 (ప్రజామంటలు):** మండల సిపియం మండల కార్యదర్శి సాదం రమేష్ మాట్లాడుతూ.... స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో నాల్గు పెద్ద రిజర్వేయర్లు ఉన్న మండలంలోని పలు గ్రామాలలో వరి పంట పొలములు ఎండిపోతున్న పరిస్థితి కనబడుతుంది.



బోరు బావులు అడుగంటి పోవడంతో, తీవ్ర నిరాశలో రైతాంగం. నియోజకవర్గానికి దేవాదుల ఎత్తిపోతల ద్వారా నీళ్లు ఇవ్వాల్సి ఉన్న, ఇంతవరకు కాలువల ద్వారా చెరువులు కుంటలు నింపకపోవడంతో పంట ఎండిపోయి బీడు వాడుతున్న వరి పొలాలు కనిపిస్తున్నయ్. ఇక్కడి శాసనసభ్యులు రైతాంగం పై ఎలాంటి శ్రద్ధ చూపకపోవడం, ఈ నియోజకవర్గములో రిజర్వాయర్లు ఉన్న వాటి ద్వారా రైతాంగానికి సాగునీరు ఇవ్వడంలో, చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, కాలయాపన చేస్తున్నారు. కావున ఆదిలోనే రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో, ఈ నియోజకవర్గంలో చెరువులు కుంటలు నింపి, రైతాంగానికి నిరు ఇవ్వాలని, కోరుతున్నాము. మాది రైతు ప్రభుత్వం అని చెప్పుకోవడం తప్పు, అది ఆచరణలో విఫలం అయిందని పంట పొలాలను పరిశీలిస్తే తెలుస్తుంది. కావున ఎండిపోయిన పంటల దగ్గరకు వ్యవసాయ అధికారులను పంపించి, పెట్టుబడి వ్యయం కల్పించి ఆర్థికంగా రైతాంగామును, ఆదుకోవాలని తెలియజేస్తున్నాము.

# హాథ్ సే హాథ్ జోడో యాత్రను విజయవంతం చేయండి

**కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చిన మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి**

**బీజేపీ నుండి కాంగ్రెస్ లో చేరిన మల్లారం యువకులు**

**భీమదేవరపల్లి మార్చ్ 01 (ప్రజామంటలు):** టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న హాథ్ సే హాథ్ జోడో యాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం భీమదేవరపల్లి మండలం ములుకనూరులో



కాంగ్రెస్ పార్టీ నాయకులతో, కార్యకర్తలతో ప్రవీణ్ రెడ్డి “హాథ్ సే హాథ్ జోడో యాత్ర” సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ, రాహుల్ గాంధీ పూర్తిచేసిన భారత్ జోడోయాత్ర కు కొనసాగింపుగా టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి చేపట్టిన హాథ్ సే హాత్ జోడో యాత్ర మార్చి 2, గురువారం రోజున హుస్నాబాద్ నియోజకవర్గంలో నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఈ యాత్ర అక్కన్న పేట మండలంలో కట్కూరు క్రాస్ వద్ద మధ్యాహ్నం 3.30 గం.లకు ప్రారంభమై హుస్నాబాద్ లోని అంబేద్కర్ చౌరస్తా వద్దకు సాగుతుందని తెలిపారు. ఆ తర్వాత సాయంత్రం 5 గంటలకు అంబేద్కర్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్ ఉంటుందని పేర్కొన్నారు. యాత్రను, కార్నర్ మీటింగ్ ను విజయ వంతం చేయడానికి, ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ప్రవీణ్ రెడ్డి పిల్పునిచ్చారు. అనంతరం మల్లారం గ్రామం నుండి పోలు వీరస్వామి, పాతపెల్లి కుమారస్వామి, తిరుపతి, మారుపాక రాజులు బీజేపీ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ప్రవీణ్ రెడ్డి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సమావేశం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు..

# నాటునాటు పాటకు మరోమారు పట్టం

**ఆస్కార్ వేదికపై పాడనున్న రాహుల్ సిప్లిగంజ్, కాల భైరవలు**

నాటు నాటు ప్రభంజనం ఆస్కార్ స్టేజ్‌పైకి ఎక్కబోతోంది. ఈ నెల 12న ది అకాడెమీ 95వ ఆస్కార్ అవార్డులను ప్రదానం చేయనుంది. ఆస్కార్ వేదిక పై మన పాటను రాహుల్ సిప్లిగంజ్, కాల భైరవలు . లైవ్ లో పాడనున్నారు.నిజంగా ఇది మామూలు విషయం కాదు. తెలుగు జెండాను అమెరికాలో రెపరెపలాడించ బోతన్నారు మన కుర్రాళ్లు. ట్రిపులార్ రికార్డులు, రివార్డులు, అవార్డులకు మించిన విషయమిది. ఇలా నాటు నాటు ప్రభంజనం ఆస్కార్ స్టేజ్‌పైకి ఎక్కబోతోంది. ఈ నెల 12న ది అకాడెమీ 95వ ఆస్కార్ అవార్డులను ప్రదానం చేయనుంది. అదే రోజు అదే స్టేజ్‌పై మన నాటు నాటు పాటని పాడబోతున్నారు సింగర్లు రాహుల్ సిప్లిగంజ్, కాల భైరవ. ఆస్కార్ స్టేజ్‌పై అగ్గిరాజేయబోతున్నారు. హాలీవుడ్‌ని షేక్ చేసే పెర్ఫామెన్స్ ఇవ్వనున్నారు ఈ ఇద్దరు సింగర్స్. ఒరిజినల్‌గా ఈ పాటను సినిమాలో వీరిద్దరే పాడారు. ఆస్కార్స్ అంటే.. వరల్డ్ వైడ్‌గా ఎంత పాపులరో అందరికీ తెలుసు. వరల్డ్ వైడ్ సినిమా ఇండస్ట్రీలో దీన్ని మించిన అవార్డుల కార్యక్రమం మరోటి లేదు. చాలా మంది ఆస్కార్స్ వరకు వెళ్తేనే చాలని కలలు కంటుంటారు. ప్రతీ ఏటా మన దేశం నుంచి ఒకరికి పిలుపు వస్తుంటుంది ఆ అతిథి వెళ్లి రెడ్ కార్పెట్‌పై ఫొటో షూట్ చేసుకుని సోషల్ మీడియాలో పెడుతుంటారు. కాని ఇది అలాంటి సాదా సీదా విషయమే కాదు. ఆస్కార్ స్టేజ్‌పై పాడడం.. అది కూడా మన తెలుగు పాట అంటే ఎంతటి గర్వకారణమది. కేవలం సెల్ఫీ కోసం వెళ్లే నటులున్నారు. కాని మన పాటకు పట్టం కడుతోంది ఆస్కార్ స్టేజ్. మన ట్రిపులార్ టీమ్ కోసం రెడ్ కార్పెట్ పరుస్తోంది అమెరికన్ అకాడమీ. ట్రిపులార్‌లో ఏంటి గొప్ప అంటున్న ప్రతీ ఒక్కరికీ.. ఇది కేవలం ఆన్సర్ మాత్రమే కాదు. చెంపపెట్టే అని చెప్పాలి.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com